యుక్తశ్శాస్త్రారంభోఽథాతో బ్రహ్మజిజ్ఞాసేతి. తస్మాదహం బ్రహ్మాస్మీత్యేతదవసానా ఏవ సర్వే విధయస్సర్వాణి చేతరాణి ప్రమాణాని. న హ్యహేయానుపాదేయాద్వైతాత్మావగతౌ సత్యాం నిర్విషయాణ్యప్రమాతృకాణి చ ప్రమాణాని భవితుమర్హంతీతి. అపి

యొక్క శాస్త్రమారంభింప అవసరములేదు. నూతనముగ నొకవేళ నారంభము చేయవలసివచ్చినచో అథాతః క్రత్వర్థ పురుషార్థయోర్జిజ్ఞాసా యని చేసినట్లే అథాతః పరిశిష్ట ధర్మజిజ్ఞాసా మిగిలిన ధర్మజిజ్ఞాసా యని ప్రారంభముచేయవలసియుండెను. జైమిని శాస్త్రమునందు బ్రహ్మజిజ్ఞాస ప్రతిజ్ఞ చేయలేదుగనుకనే 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' యని ప్రత్యేకముగ బ్రహ్మావగతి ప్రయోజనముగాగల శాస్త్రారంభము చేయుట యుక్తమే యగుచున్నది.[సిద్ధవస్తువగుటచే బ్రహ్మాత్మైక్యము ధర్మము కంటె భిన్నమగుటయేగాక తద్విరుద్ధముగూడ నగుచున్నది. విధులన్నియు ధర్మమునందు ప్రమాణములు. అవి సాధ్యము సాధనము, ఇతికర్తవ్యతా మొదలగు భేదములతో నిండియున్నవి. అవి ధర్మము నుత్పాదనముచేయును. బ్రహ్మాత్మైక్యము సిద్ధించుచుండ వానికి తావులేదు.] అందువలన సమస్తవిధులు ఇతరప్రమాణములన్నియుగూడ 'నహం బ్రహ్మాస్మి' యనుస్థలమున పర్యవసానమును బొందుచున్నవి. అహేయము, అనుపాదేయము నగు నద్వైతసాక్షాత్కారము సిద్ధించుచుండ, ప్రమాణములన్నియు ప్రమాతలేనివి యగుచున్నవి. [బ్రహ్మము కార్యవిషయము గాదుగనుక కర్తృత్వము కరణత్వముగూడలేదు. అందువలన ప్రమాత

చాహం— "గౌణమిథ్యాత్మనోఽసత్త్వే పుత్రదేహాదిబాధనాత్.
సద్బ్రహ్మాత్మాహమిత్యేవం బోధే కార్యం కథం భవేత్.

ప్రమాణము ప్రమేయము మొదలగు సర్వభేదజాలము నివృత్తి చెందుచున్నవి.] పుత్రదేహాదిజ్ఞానమునకు బాధకములగుట వలన గౌణమిథ్యాత్మలు తొలగిపోయి నేను సదభిన్నమగు బ్రహ్మాత్మనగు చున్నానను జ్ఞానము గలుగుచుండ లోకయాత్రా కార్యమెట్లుజరుగును అని కొందరడుగుదురు [తనకంటె భిన్నములగు పుత్రకళత్రాదుల యందనుభూతమగుచున్న యాత్మభావము గౌణము. తనదేహమునం దనుభూతమగు తాదాత్మ్యభావము మిథ్య. ద్వివిధమగు నీయభిమానము చేతనే లోకయాత్ర జరుగుచున్నది. గౌణాత్మభావము లేనపుడు పుత్రకళత్రాద్యభిమానము తొలుగును. మిథ్యాత్మభావము లేనపుడు నిజదేహాభిమానము తొలుగును. ఈరెండును తొలగినపుడు లోకయాత్రాసముచ్ఛేదము సంభవించుటయే గాక, సదభిన్నమగు బ్రహ్మాత్మభావము సిద్ధించును. జగత్కారణము ఛాందోగ్యమునందు (ఛాం.6-2) సచ్ఛబ్దముచేతను తైత్తిరీయమునందు 2-1 బ్రహ్మశబ్దముచేతను ఐతరేయమునందు 1-1-1 ఆత్మశబ్దముచేతను చెప్పబడుచున్నది. ఈమూడు నేకార్థబోధకములై యశేషవిశేషములు నిశ్శేషమై సత్తామాత్రమగు పరమపురుషార్థమును బోధించుచున్నవి. ఇట్టి సద్బ్రహ్మాత్మయె స్వస్వరూపమని అహంశబ్దముచే యుపలక్షితమగుచున్నది. గౌణమిథ్యాత్మభావనా నిమిత్తమగు లోకయాత్ర కార్యమని చెప్పబడుచున్నది.]

అన్వేష్టవ్యాత్మవిజ్ఞానాత్ప్రాక్ప్రమాతృత్వమాత్మనః. అన్విష్ట స్స్యాత్ప్రమాతైవ పాప్మదోషాదివర్జితః. దేహాత్మప్రత్యయో యద్వ

ఆత్మవిజ్ఞాన మెల్లరకు నన్వేష్టవ్య మగుచున్నది. అట్టి జ్ఞానము గలుగకపూర్వ మాత్మకు ప్రమాతృత్వము[దానికను బంధములగు ప్రమాణప్రమేయవ్యవహారములుగూడ] గలుగు చున్నవి. అద్వితీయమగు నాత్మ యన్వేషింపబడినదగుచుండ ప్రమాతయే పాప్మదోషాదులు పోయిన వాడగుచున్నాడు. [బ్రహ్మ ఆత్మసాక్షాత్కారపర్యంతము సాధింపతగినది. అంత వరకును సంసారము నిశ్శేషముగాదు, ఆత్మజ్ఞానసిద్ధికిబూర్వము ప్రమాతృత్వ ముండకతప్పదు. ప్రమాతృత్వము లేనిచో నాత్మజ్ఞానమే సాధ్యముగాదు. ప్రమాత కాత్మజ్ఞానమును గురించి ప్రమాణప్రమేయములు సాధనములగుచున్నవి. వ్యవహారకాలమునందు ప్రమాతృప్రమేయ ప్రమాణభేదము లేక బ్రహ్మమును దెలిసికొన శక్యముగాదు. ఆత్మజ్ఞానము సంపూర్ణముగ కలిగినవాడు బ్రహ్మమే యగును. అపుడు సర్వ దోషములు నశించి రెండవదేదియులేక పోవుటచే ప్రమేయ ప్రమాణాదిభేదజ్ఞానము పోయి ప్రమాతయే బ్రహ్మమగు చున్నాడు. అపుడు ప్రమాతృత్వముగూడ తొలగిపోవును. వ్యావహారికమగు ప్రమాతృత్వాదికము వలన పారమార్థిక ప్రామాణ్యము గలుగుచున్నదని మూడవవాక్యముచే చూప బడుచున్నది.] అద్వితీయాత్మ సాక్షాత్కారము గలుగువరకు

త్ప్రమాణత్వేన కల్పితః, లౌకికం తద్వదేవేదం ప్రమాణం త్వాత్మనిశ్చయా" దితి. చతుస్సూత్రీ సమాప్తా * *

దేహేంద్రియాదులయందాత్మబుద్ధి యేతీరున ప్రమాణముచే గల్పింపబడుచున్నదో ఆతీరుగనే లౌకిక వ్యవహారము, ఈ శాస్త్రముగూడ ప్రమాణమగుచున్నది. [ప్రపంచము పరమార్థమని తలంచువాడు దేహాదులయందలి యాత్మాభిమానము నంగీకరింపకతప్పదు. ఈ దేహాత్మాభిమానమే సర్వలోక వ్యాత్రాసమర్థము. అదియే యాత్మసాక్షాత్కారమున కద్వైత గ్రహణమునకుగూడ సాధనమగుచున్నది. ఆత్మజ్ఞానమునందు సర్వప్రమాణములు చరితార్థములగుటంజేసి నీటిలోని బురదతోపాటు వెనుకకు బోవు చిల్లగింజ వలె ప్రమాణములుగూడ నవిద్యతోపాటు నశించును. ఆత్మసాక్షాత్కారానంతరము సర్వమవిద్యమానము మిథ్యామాత్రము నగుచున్నదని తాత్పర్యము.] ఇట్లు ప్రకృతసూత్రమునందు బ్రహ్మము శాస్త్రప్రమాణకమని చేయబడిన ప్రతిజ్ఞ-బ్రహ్మస్త్వేతదవసానా ఏవః సర్వేవిధయః సర్వాణిచేతరాణి ప్రమాణాని యను విషయ నిగమనముచే సమన్వయాధికరణము పసంహారింప బడుచున్నది.

— అధికరణ సంక్షేపార్థము —

పూర్వపక్షము : వేదవాక్యములన్నియు సాక్షాత్తుగా క్రియలను బోధించియో, లేక కర్తృదేవతాదిప్రకాశకములు ఉపాసనావిధానాంతరములు, అర్థవాదములు లేక మరియొక విధముగ క్రియాస్పర్శవంతములై యర్థవంతము లగుచున్నవి. వేదాంతములు నిష్క్రియము హేయోపాదేయానర్హము సిద్ధము ప్రమాణాంతరజ్ఞేయమునగు బ్రహ్మమును గూర్చి చెప్పలేవు. కనుక ప్రమాణములు గానేరవు. క్రియతో నేదో విధముగ సంబంధము కలిగియున్నపుడే యవి యర్థవంతము లగును.

సిద్ధాంతము : వేదాంతవాక్యము లన్నిటికిని బ్రహ్మమునుగూర్చి చెప్పుటయందె తాత్పర్యము. వానిక బ్రహ్మమునం దర్థసమన్వయము కుదురుచుండ నర్థాంతరమును గల్పించుట యుక్తము కాదు. కర్తృత్వము నవి త్రోసిపుచ్చుచున్నవి. బ్రహ్మము సిద్ధవస్తువైనను, శాస్త్రము లేక నద్దాని నిజస్వరూపము దెలియుటలేదు. ఉపాసన ముపాస్యోపాసకాది ద్వైతవిశిష్టము. వేదాంతములచే నట్టి ద్వైతజ్ఞానము నశించి యద్వైతజ్ఞానము సిద్ధించును. సంపూర్ణమగు నాత్మవిజ్ఞాన ఫలమే వేదాంతములకు పర్యవసానము. దృష్టాంతములేక పోవుటచే ననుమానప్రమాణముచేత బ్రహ్మము దెలియరాదు. శాస్త్రము స్వతఃప్రమాణము. అయ్యది బ్రహ్మమును దెలుపుట చేత ప్రమాణమగుచున్నది.

పూ.పక్షము: బ్రహ్మము శాస్త్రైకవేద్యము కావచ్చును గాక; అయినను దానినిబోధించు వేదాంతవాక్యములు విధివాక్యమున కంగము లగుచున్నవి. అమృతత్వకాముడు శ్రవణాదుల చేయవలయునని శ్రోతవ్యశ్రుతి బల్కుచున్నది. ఈశ్రుతి విధిపరము. అమృతత్వహేతువగు బ్రహ్మస్వరూప మెట్టిదియను నాకాంక్షకు సమాధానముగ బ్రహ్మముయొక్క విశేషస్వరూపమును దెలియచేయుచు నవి విధ్యంగములగుచున్నవి. అట్లు కానిచో నవి యనర్థకములగును. శ్రవణముచే నవి సంసారభ్రాంతినివారకములుగూడ గావు. శ్రవణము చేసినవారు విగతభ్రాంతు లగుటలేదు. కేవలవస్తుజ్ఞానము నిరర్థకము. శ్రవణముతోపాటు క్రియారూపములగు మనననిధిధ్యాసనములుగూడ నవసరము.

సిద్ధాంతము : కర్మబ్రహ్మజ్ఞానములు విలక్షణములు. కర్మఫలములు అత్యంతము తారతమ్యములుగలవగుచున్నవి. కర్మాధికారులయందుగూడ తారతమ్యము కలదు. అట్టిఫలమనిత్యము. ఆత్మ శరీరముతో నసంగుడు. సుఖదుఃఖము లతని నంటవు. మోక్షము కర్మఫలమైనచో ననిత్యమగును. ఆత్మయొక్క నిత్యత్వ మనపేక్షితము. ఆత్మ పరమార్థము, సర్వవ్యాపి, కూటస్థనిత్యము, స్వయంప్రకాశ స్వరూపము, ధర్మాధర్మములకంటె భిన్నము: సంపూర్ణమగు నాత్మజ్ఞానమునకును నిరపేక్షనిత్యమగు మోక్షమునకును వ్యవధానములేదు. మోక్షమునకు ప్రతిబంధనివృత్తిమాత్ర మవసరము. బ్రహ్మ

ముపాసనకు విషయము జ్ఞేయము కాదుగనుక విధిక్రియకు కర్మగాదు. ఉపాస్యము కాదుగనుక కర్మవిషయము కాదు. శబ్దముచే చెప్పతగినది కాదుగనుక శబ్దాత్మకమగు శాస్త్రమద్దాని సాక్షాత్తుగ చెప్ప నేరదు. అవిద్యాకల్పితమగు సంసారిత్వమును దొలగించుటమూలమున శాస్త్రము బ్రహ్మమును తెల్పును. శాస్త్రయోనిత్వాత్ అనుసూత్రమునకిదియే తాత్పర్యము.

మోక్షము క్రియావిషయము కాదు. ఘటమువలె నుత్పాద్యముకాదు. స్వస్వరూపముగనుక నాప్యముకాదు. నిరతిశయబ్రహ్మాత్మస్వరూప మగుటవలన దర్పణమువలె సంస్కార్యము కాదు. క్రియ యెపుడు నేదోవికారమును తెచ్చిపెట్టును. కాని బ్రహ్మము వికార్యముకాదు. ఉపాసన క్రియ బ్రహ్మజ్ఞానముకంటె విలక్షణము. ఉపాసనము పురుషాధీనము. చేయను, చేయకుండుటకును, అన్యథా చేయుటకు నతడు స్వతంత్రుడు. బ్రహ్మజ్ఞానము, ఘటస్వరూపమువలె వస్తుస్వరూపాధీనము.

క్రియను నియమించు శ్రోతవ్యాదివిధివాక్యము లన్నియు బ్రహ్మజ్ఞానమునుగూర్చి విధిచ్ఛాయామాత్రము లగుచున్నవి. స్వభావముచే బ్రహ్మమునకు విముఖముగా బోవుచున్న ప్రవృత్తిని బ్రహ్మమార్గమున త్రిప్పుటయే వాని ప్రయోజనము. బ్రహ్మము పరిత్యాజ్యము కాదు. పరిగ్రాహ్యముకాదు.

బ్రహ్మము నేతి నేతియని సర్వవస్తు నిషేధముచే వేదాంతములయందు బోధింపబడుచున్నది. నేతి నేతియని

త్రోసి.వేయునాతడే యాత్మ. "అహం" శబ్దముచే నతడు దెలియబడినను, ఆతని విశేషస్వరూపము వేదాంతములవలననే తెలియును.

క్రియలను బోధించు వేదవాక్యములుగూడ భూత వస్తువును గూర్చి చెప్పుచున్నవి. ముందు కర్తవ్యమునే యవి బోధించుచున్నవి యన వీలులేదు. "దధ్నా జుహోతి" యనువాక్యము విధివాక్యమున కంగమైనను, మున్ముందు దధియను భూతవస్తువును తెలిపి తరువాత దాని ప్రయోజనమును దెలుపుచున్నది. బ్రహ్మము నుపదేశించు వేదాంతములు మున్ముందు మిథ్యాజ్ఞానమును నివర్తింపచేసి తరువాత బ్రహ్మవిశేషస్వరూపమును దెలుపుచున్నవి. క్రియాబోధకములగు బ్రాహ్మణో న హంతవ్యః ఇత్యాది ప్రతిషేధ బోధక వాక్యములు నిజముగా క్రియాబోధకములు గావు. విధి వాక్యములు నఞ్ తో సంబద్ధములైనపుడు కేవలమౌదాసీన్య భావమును మాత్రము తెలియచేయుచున్నవి. క్రియను మానుట నివృత్తిరూపము. కార్యముకాదు. వేదములయందలి క్రియాబోధకము లగు "నేక్షేతోద్యంతమాదిత్యం" ఇత్యాది వాక్యములకు కేవలము విలక్షణమగు నర్థమును చెప్పుచున్నారు.

బ్రహ్మమొకటియె పురుషార్థము. మిథ్యాజ్ఞానమున్నంతవరకు సంసారము. అదిపోయిన, సంసార విచ్ఛిత్తి కలుగును. శరీరాభిమానము తొలగుటయె మిథ్యాజ్ఞాననివృత్తి. అదియే యశరీరత్వమని బిలువబడుచున్నది. సర్వకర్మసంన్యాసముచే నశరీరత్వము సిద్ధించుచున్నది. కర్తృత్వ మాత్మకు గదు

దూరము. శరీరసంబంధముచే కర్తృత్వము సంభవించుచున్నది. ఆత్మకు శరీరాభిమానము గౌణముగ సంభవించుచున్నది యన వీలులేదు. సుప్రసిద్ధమైన రెండువస్తువులకు గౌణముగ "నాతడు సింహము" యనినట్లు చెప్పతగునుగాని యప్రసిద్ధమగు వస్తుభేద మున్నతావుల గౌణమును చెప్ప వీలులేదు. రజ్జు సర్పస్థలమునందువలె ఆత్మయందనాత్మ జ్ఞానము భ్రమకల్పితముగాని గౌణము కాదు. కనుక దేహాభిమానము కేవల మిథ్యాజ్ఞాన మగుచున్నది. ఈవిషయము శ్రుతిసిద్ధము.

సంపూర్ణమగు బ్రహ్మజ్ఞానము కుదురునంతవరకు శ్రవణాదుల చేయవలయును. బ్రహ్మజ్ఞానమె శ్రవణాదుల ప్రయోజనము. అవగతమగు బ్రహ్మమున కన్యత్ర ప్రయోజనములేదు. కనుక బ్రహ్మము శాస్త్రప్రమాణక మగుచున్నది. వేదాంతవాక్యములన్నియు నద్దానియందే సమన్వయమగుచున్నవి. కనుకనే అథాతో బ్రహ్మజిజ్ఞాసాయను సూత్రముచే ప్రత్యేకశాస్త్రారంభము శక్యమగుచున్నది. లేనిచో నాత్మవిషయమంతయు అథాతో ధర్మజిజ్ఞాసాయను పూర్వమీమాంసాశాస్త్రమునందే చరితార్థము కావలసివచ్చును. సాక్షాత్కారమగువఱకు వ్యావహారికమునందు జీవాత్మల భేద ముండకతప్పదు. అట్లుకానిచో శాస్త్రశ్రవణముకాని బ్రహ్మజ్ఞాన సంపాదనముగాని 'సాధ్యముకాదు.

చతుఃసూత్రి - సమాప్తము.

---

(5) ఈక్షత్యధికరణమ్ సూ. (5-12)

ఆ॥ ఏవం వేదాంతవాక్యానాం బ్రహ్మాత్మావగతి ప్రయోజ

ఈక్షత్యధికరణము

విషయవాక్యము - "సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి, తత్తేజోఽసృజత" (ఛాం. 6-2-1).

విశయము - ఇచట వినబడు ఈక్షణకర్త సత్పదార్థమా లేక ప్రధానమా యని.

పూర్వపక్షము - ప్రధానమే ఈక్షణకర్త.

ఉత్తరము - సద్వస్తువే ఈక్షణకర్త.

అవలోకనీయములగు శ్రుతివాక్యములు :-

ఛాందోగ్య మారవ ప్రపాఠక మంతయు, ఐతరేయం 1-1-1; ప్రశ్న 6-3; ముండక 1-1-9; శ్వేత 6-8, 3-19; బృహ 3-7-13; బ్ర.సూ.2-1-4; ఛాందోగ్య 8-3-3; బృ 4-3-21; కౌషీతకి 3-3; తైత్తిరీయం 2-1; ఛాందోగ్య 7-26-1; ప్రశ్న 3-3; శ్వేత 6-9.

[వేదాంతముల నిష్పిండితార్థము చతుస్సూత్రి యందు వివరింపబడినది. అందుమీద మతాంతరులు చేయు విప్రతిపత్తులను తొలగించుటకై యుత్తరగ్రంథము ప్రవర్తించుచు బూర్వగ్రంథమునకు వ్యాఖ్యానమగుచున్నది. పుణ్యకర్మలచే నకృతకమగు మోక్షము గలుగనేరదని నిర్విణ్ణుడగు నధికారికి జిజ్ఞాస్యమగు బ్రహ్మము జగజ్జన్మ

నానాం బ్రహ్మాత్మని తాత్పర్యేణ సమన్వితానామంతరేణాపి కార్యానుప్రవేశం బ్రహ్మణి పర్యవసానముక్తం. బ్రహ్మ చ సర్వజ్ఞం సర్వశక్తి జగదుత్పత్తిస్థితిలయకారణమిత్యుక్తం. సాంఖ్యాదయస్తు పరినిష్ఠితం వస్తు ప్రమాణాంతరగమ్యమేవేతి మన్యమానాః ప్రధానాదీని కారణాంతరాణ్యనుమిమానాస్తత్పరతయైవ వేదాంతవాక్యాని యోజయంతి సర్వేష్వేవ తు వేదాంతవాక్యేషు సృష్టివిషయేష్వను

స్థితిభంగకారణ మనియు, అది శాస్త్రైక సమధిగమ్య మనియు సమస్తశాస్త్రము లచటనే సమన్వయమగుచున్న వనియు, సంక్షేపముగ శాస్త్రతాత్పర్యము వివరింపబడినది. జగత్కారణత్వముఖమున బ్రహ్మము దెలుపబడినది. కనుక బ్రహ్మముయొక్క జగత్కారణత్వము స్థిరముచేయవలసి యున్నది. జగత్కారణము సాంఖ్యాది మతాంతరులచే నన్యథాకల్పింపబడుచున్నది. పూర్వపక్షకోటి నధిష్ఠించిన వారిలో ప్రధానులగు సాంఖ్యుల మతము మున్ముందు విచారింపబడుచున్నది.]

అ॥ నాల్గవసూత్రమునందు సిద్ధాంతముచేయబడిన ప్రకారమయితే యుపాసనాదిక్రియా సంబంధములేక బ్రహ్మాత్మైక్యమును బోధించు వేదాంతవాక్యములకన్నిటికిని బ్రహ్మమునందే పర్యవసానమని ప్రదర్శింపబడినది. రెండుమూడు సూత్రములయందు బ్రహ్మము సర్వజ్ఞము, సర్వశక్తిమంతము జగదుత్పత్తిస్థితికారణ మనియుగూడ చూపింపబడినది. [బ్రహ్మమునుగూర్చి వేదాంతములదక్క ప్రమాణాంతరములు లేనిచో నతని సర్వశక్తిమత్త్వము దెలియు నాధారములేదు.

మానేనైవ కార్యేణకారణం లిలక్షయిషితం. ప్రధానపురుషసంయోగా నిత్యానుమేయా ఇతి సాంఖ్యా మన్యంతే।

కాణాదాస్త్వేతేభ్యఏవ వాక్యేభ్యః ఈశ్వరం నిమిత్తకారణ

కూటస్థము, నిర్వికారము నగుటవలన జగత్కారణత్వము బ్రహ్మమునకు జెప్ప శక్యముగాదు. కనుక వేదాంత

పూర్వపక్ష మతములు

వాక్యము లన్నియు నచటనే సమన్వయమగుచున్నవని చెప్పశక్యము గాదు.] సాంఖ్యులు సిద్ధమగు పరబ్రహ్మ మితరప్రమాణములచేతనే దెలియనగునని తలంచి ప్రధానాది జగత్కారణాంతరముల ననుమానప్రమాణముచే నూహించిరి. వేదాంతవాక్యములు ప్రధానబోధకములని యర్థసమన్వము చేసిరి. సృష్టిని బోధించు సమస్తవేదాంత వాక్యములు అనుమానప్రమాణముచేత కార్యమును బట్టి కారణమును సూచించుచున్నవి. [రథము జడము; చేతనాత్మకమగు సారథిసంయోగముచేత నది చలించుచున్నది. ఇటువంటి దృష్టాంతములచేత] పురుషప్రకృతి సంయోగమువలన జగత్కార్యము గలుగునని అనుమానప్రమాణమువలన నూహింపదగును. ఇట్లు సాంఖ్యులు దలంచుచున్నారు.

అ॥ సాంఖ్యులవలెనే బ్రహ్మము యొక్క. వేదాంత ప్రామాణ్యమును వివదించు నితరమతకర్తల మతికొందఱిని సూచించుచున్నారు.

ఈ వేదాన్తవాక్యములనుబట్టియే జగత్తున కీశ్వరుడు నిమిత్తకారణ మనియు పృథివ్యప్తేజో వాయురూపములగు

మనుమిమతే. అణూంశ్చ సమవాయికారణం. ఏవమన్యేఽపి తార్కికాః వాక్యాభాసయుక్త్యాభాసావష్టంభాః పూర్వపక్షవాదిన ఇహోత్తిష్ఠంతే ।

తంత్రపదవాక్యప్రమాణజ్ఞేన ఆచార్యేణ వేదాంతవాక్యానాం బ్రహ్మాత్మావగతిపరత్వప్రదర్శనాయ వాక్యాభాస యుక్త్యా

చతుర్విధపరమాణువు లుపాదానకారణమనియు కాణాదు లూహించుచున్నారు. [ఘటమునకు మృత్తువంటి ద్రవ్యకారణ ముపాదానకారణము, కులాలునివంటి చేతనకారణము నిమిత్త కారణము. కులాలునివంటి చేతనకారణము లేక జడమగు మృత్తువు ఘటముగ మారలేదు. ఈవిధముగనే కేవలయుక్తి వాదపరులగు జైనబౌద్ధాదు లాపాతముగ ప్రమాణములుగ కాన్పించు వాక్యములను యుక్తులను ఆధారముగ గ్రహించి పూర్వపక్షకోటిని జేరి యెదుర్కొనుచున్నారు.

ఇట్టి సందర్భమున, వ్యాకరణ తర్క మీమాంసా శాస్త్రములయందు నిపుణులగు బాదరాయణాచార్యులు వేదాంతవాక్యములు బ్రహ్మజ్ఞాపకములని బ్రదర్శించుటకు మతాంతరుల వాక్యాభాస యుక్త్యాభాసములచే కల్పితములైన విప్రతిపత్తుల నాక్షేపించి నిరాకరించుచున్నారు.

అ॥ పూర్వపక్షులలో ప్రధానులు సాంఖ్యులు. త్రిగుణాత్మకమగు ప్రధానము జగత్కారణమని వీరి వాదము. వేదాంతసిద్ధాంత ప్రతికక్షులలో వీరు ప్రధానులు కనుక వీరు

ాసప్రతిపత్తయః పూర్వపక్షీకృత్య నిరాక్రియంతే ।

తత్ర సాంఖ్యాః ప్రధానం త్రిగుణమచేతనం స్వతంత్రం జగత్కారణమితి మన్యమానా ఆహుః; యాని వేదాంతవాక్యాని సర్వజ్ఞస్య సర్వశక్తేర్బ్రహ్మణో జగత్కారణత్వం ప్రదర్శయంతీ త్యవోచః తాని ప్రధానకారణపక్షేఽపి యోజయితుం శక్యంతే.

ప్రధానమల్లులని ప్రాయికముగ బిలువబడుచున్నారు. వీరి మతము మున్ముం దుపపాదింపబడుచున్నది.

వీరిలో సాంఖ్యులు త్రిగుణాత్మకము అచేతనము నగు ప్రధానము జగత్కారణమని దలంచి యిట్లనుచున్నారు.

సాంఖ్యమత ప్రదర్శనము.

సర్వజ్ఞము సర్వశక్తిమంతమునగు బ్రహ్మము జగత్కారణముగ ప్రదర్శించుచున్నవని మీరు (సిద్ధాంతులు) చెప్పు నే వేదాంత వాక్యములు గలవో యవి ప్రధానము జగత్కారణమను పక్షమునగూడ సమన్వయింప శక్యములగుచున్నవి. (1) జగదాత్మకమగు సమస్తవికారములు ప్రధానముచే కల్పింపబడుటంజేసి సర్వశక్తిమత్వమద్దానికి పొసగుచున్నది. [అనగా

ప్రధానము సర్వశక్తిమత్తు సర్వజ్ఞము జగత్కారణము.

జగత్తున కాన్పించు నమేయములగు విచిత్రరచనలకు కారణమగు బ్రహ్మము సర్వశక్తిమంతము గావలయునని సిద్ధాంతులు బల్కుచున్నారు. కాని అది సరికాదు. బ్రహ్మము నిర్వికారము; జగద్రూపమున మారుటలేదు. సత్వరజస్తము లను త్రిగుణముల సామ్యావస్థ మారి యనేకములగు వికార

సర్వశక్తిత్వం తావత్ప్రధానస్యాపి స్వవికారవిషయము .పపద్యతే. ఏవం సర్వజ్ఞత్వమప్యుపపద్యతే. కథం ? యత్త్వం జ్ఞానం మన్యసే స సత్త్వధర్మః 'సత్త్వాత్సంజాయతే జ్ఞాన' మితి స్మృతేః, తేన చ సత్త్వధర్మేణ జ్ఞానేన కార్యకరణవంతః పురుషాస్సర్వజ్ఞా యోగినః ప్రసిద్ధాః. సత్త్వస్య హి నిరతిశయోత్కర్షే సర్వజ్ఞత్వం ప్రసిద్ధం. న చ కేవలస్యాకార్యకరణస్య పురుషస్యోపలబ్ధిమాత్రస్య సర్వజ్ఞత్వం కించిజ్ఞత్వం వా కల్పయితుం శక్యం, త్రిగుణత్వాత్తు ప్రధానస్య సర్వజ్ఞానకారణభూతం సత్త్వం ప్రధానావస్థాయామపి

ములను బొందుటచేత జగత్తు ఏర్పడుచున్నది. కనుక త్రిగుణాత్మకమగు ప్రధానము జగత్కారణము. అది సర్వశక్తిమంతము.] (2) అదేతీరున ప్రధానము సర్వజ్ఞమనికూడ చెప్పవచ్చును. ఎట్లన! ఏది జ్ఞానమని మీరు తలంచుచున్నారో అది సత్త్వగుణ ధర్మము, సత్త్వగుణమువలన జ్ఞాన ముత్పన్నమగుచున్నదని గీత పల్కుచున్నది. సత్త్వధర్మమగు జ్ఞానము గలిగియుండుటచేతనే దేహేంద్రియాదిసంఘాతవంతులగు యోగులు సర్వజ్ఞులని ప్రసిద్ధిగాంచుచున్నారు.సత్త్వగుణము నిరతిశయమగు నాధిక్యతను బొందినపుడు సర్వజ్ఞత్వము సుప్రసిద్ధమగుచున్నది. దేహేంద్రియసంఘాతములేక కేవలము సాక్షాత్కార యోగ్యుడు మాత్రమగు పురుషునికి సర్వజ్ఞత్వముగాని కించిజ్ఞత్వముగాని కల్పింపశక్యముగాదు. [దేహేంద్రియ సంఘాతము కలవానికే సత్త్వగుణము తద్ధర్మమగు జ్ఞానము గలదని చెప్పశక్యముగాని కేవల సత్తామాత్రస్వరూపము అశరీరమునగు బ్రహ్మమునకు జ్ఞాన మాపాదింప సాధ్యము

విద్యత ఇతి ప్రధానస్యాచేతనస్య సతస్సర్వజ్ఞత్వముపచర్యతే వేదాంతవాక్యేషు. అవశ్యం చ త్వయాపి సర్వజ్ఞం బ్రహ్మేత్యభ్యుపగచ్ఛతా సర్వజ్ఞానశక్తిమత్త్వేనైవ సర్వజ్ఞత్వమభ్యుపగంతవ్యమ్, న హి సర్వదా సర్వవిషయం జ్ఞానం కుర్వదేవ బ్రహ్మ వర్తతే, తథాహి—జ్ఞానస్య నిత్యత్వే జ్ఞానక్రియాం ప్రతిస్వాతంత్ర్యం బ్రహ్మణో హీయేత. అథానిష్టం తదితి జ్ఞానక్రియాయా ఉపరమే ఉపరమేతాపి బ్రహ్మ తదా సర్వజ్ఞానశక్తిమత్త్వే

గాదు.] ప్రధానము త్రిగుణాత్మకము. త్రిగుణములు సామ్యమునఁనుండు ప్రధానావస్థయందుగూడ సర్వజ్ఞానకారణమగు సత్వగుణముండుటవలన అచేతనమగు ప్రధానమున్నపుడే జగదుత్పత్తి గల్గుచున్నందున ప్రధానమునకు సర్వజ్ఞత్వము గౌణముగ జెప్పనగును (3) బ్రహ్మము సర్వజ్ఞమని వేదాంతవాక్యముల నంగీకరించు మీరు (సిద్ధాంతి) గూడ బ్రహ్మము సర్వశక్తిమంతముగనుక సర్వజ్ఞమని యంగీకరింపవలెను. అందువలన బ్రహ్మముయొక్క సర్వజ్ఞత్వము ముఖ్యము. గాక గౌణమే యగుచున్నది. [సర్వజ్ఞమను శబ్దమునకు సర్వమును దెలిసికొనగల శక్తిగాక యెల్లపుడును దెలిసికొనుటయని యర్థకల్పన జేసినచో బ్రహ్మ మెపుడును జ్ఞానక్రియ చేయుచుండవలయును. కాని] (4) బ్రహ్మము సర్వవిషయమునుగూర్చి తన జ్ఞానక్రియను జేయుటలేదు. అంతియకాదు. (5) బ్రహ్మముయొక్క జ్ఞానము నిత్యమయినచో జ్ఞానక్రియను యెల్లపుడు చేయవలసివచ్చుటచే నద్దానిగూర్చి ఆతనికి స్వాతంత్ర్యము లేకపోవలయును. ఇది మీరు

నైవ సర్వజ్ఞత్వమాపతతి. అపిచప్రాగుత్పత్తేస్సర్వ కారకశూన్యం బ్రహ్మేష్యతే త్వయా; స చ జ్ఞానసాధనానాం శరీరేంద్రియాదీనామభావే జ్ఞానోత్పత్తిః కస్యచిదుపపన్నా. అపిచ ప్రధానస్యానేకాత్మకస్య పరిణామసంభవాత్కారణత్వోపపత్తిర్మృదాదివన్నాసంహతస్యైకాత్మకస్య బ్రహ్మణ ఇత్యేవం ప్రాప్తే ఇదం సూత్రమారభ్యతే:--

---

నిష్టముకాదు. ఆతని జ్ఞానము నిత్యముకానిచో జ్ఞానక్రియనుండి యుపరమించిన నుపరమింపవచ్చునుగాక, అపుడు (6) సర్వజ్ఞానశక్తి గలిగియుండుటచేతనే సర్వజ్ఞత్వ మాతనికి సంభవించుచున్నది. (7)మఱియు సృష్టికిపూర్వము బ్రహ్మము, సర్వసాధనశూన్యమని మీరంగీకరించుచున్నారు. జ్ఞానసాధనములగు శరీరేంద్రియములు లేనికాలమున నెవనికిని జ్ఞానము త్పన్నమయినటుల కాన్పింపదు. ["సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతి స తపోహోఽతప్యత తపస్తప్త్వా ఇదం సర్వమసృజత" (తై 2-6) "స ఈక్షత లోకాన్ను సృజా ఇతి" (ఐత 1-1) ఈ మొదలగు సృష్టికి పూర్వస్థితిని బోధించు వాక్యములు బ్రహ్మము చక్షురాదిజ్ఞానసాధనసహితమగు దేహేంద్రియసంఘాతము సర్వజ్ఞానశక్తిమత్త్వము గలిగియున్నపుడే సార్థకములగును గాని మరియొకవిధముగ గావని తాత్పర్యము. జ్ఞానముతోపాటు దేహేంద్రియాదులుగూడ సృష్టిచేయువానికి నవసరమని యీవాదముయొక్క ముఖ్యాశయము. అంతియకాదు. (8) ప్రధానమనేకస్వరూపములు గలది. మృత్తు మొదలగు వానికినిలెనే దానికిని పరిణామము

ఈక్షతేర్నాశబ్దమ్ (5)

న సాంఖ్యపరికల్పితమచేతనం ప్రధానం జగతః కారణం శక్యం వేదాంతేష్వాశ్రయితుం. అశబ్దం హి తత్. కథమశబ్దం? ఈక్షతేః ఈక్షితృత్వశ్రవణాత్కారణస్య. కథం? ఏవంహి శ్రూయతే సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' 'ఏకమేవాద్వితీయ'(ఛాం. 6-2-1)

సంభవము కనుక నది జగత్కారణమగుట సయుక్తికము. అసంహతము ఏకాత్మకము నగుబ్రహ్మమము [సృష్టిక్రియా సాధనసముపేతము కాకుండుటచే] జగత్కారణ మనుట సయుక్తికముకాదు. ఇట్లు సాంఖ్య పూర్వపక్షము రాగా నీదిగు సూత్రము నారంభించు చున్నారు.

అశబ్దం = వేదముచే పేర్కొనబడని ప్రధానము జగత్కారణము న = కానేరదు. ఏలనన! ఈక్షతేః "స ఈక్షత" అని శ్రుతియందలి ఈక్షణక్రియవలన.

జగత్తునకు కారణమని సాంఖ్యులు కల్పించిన ప్రధానమునకు వేదాంతముల యందు తావులేదు. అది వేదాంతములచేత చెప్పబడుటలేదు. ఎట్లు చెప్పబడుటలేదన్న చూచుటయను శబ్దమువలన అనగా జగత్కారణమునకీక్షితృత్వము వినబడుటవలన [నామరూప ప్రపంచాత్మకమగు కార్యము కాన్పించుటచేత దానికొక కారణమున్న ట్లూహింపవచ్చును గాని యాకారణము చేతనమా అచేతనమాయని విభిన్నాభిప్రాయముల గలిగినపు డామ్నాయములే ప్రమాణములగుచున్నవి.] వేదాన్తములయం దిట్లువినబడుచున్నది. ఛాందో

మిత్యుపక్రమ్య 'తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి తత్తేజోఽ సృజతే'తి (ఛాం.6-2-3). తత్రేదంశబ్దవాచ్యం నామరూపవ్యాకృతం జగత్ప్రాగుత్పత్తేః సదాత్మనావధార్య తస్యైవ ప్రకృతస్య సచ్ఛబ్ద వాచ్యస్యేక్షణపూర్వకం తేజఃప్రభృతేస్సృష్టృత్వం దర్శయతి. తథాన్యత్ర— 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్రఆసీన్నాన్యత్కించన మిషత్స ఈక్షత లోకాన్నుసృజా'ఇతి 'స ఇమాన్ లోకానసృజతే' (ఐత. 1-1-1) తీక్షాపూర్వికామేవ సృష్టిమాచష్టే. క్వచిచ్చ షోడశ

గ్యమః (6-2-1) వాక్యము నందు ' ఓయి ప్రియదర్శన ' నామరూపాత్మకమగు నీ జగత్తు సృష్టికిపూర్వము స్వగతభేద రహితము సజాతీయభేదరహితము, విజాతీయ భేదరహితము నగు సత్పదార్థ మొక్కటిగా నుండెను "అని ప్రారంభించి "నేనే యనేక ముగనయ్యెదను, అందులకు తగినట్లు జనింతును. ఈ రీతిగ నా సత్పదార్థము సంకల్పించి తేజస్సును సృజించెను" అని విన వచ్చుచున్నది. ఈశ్రుతివాక్యము ఇదంశబ్దముచే పరామర్శింప బడి నామరూపములచే వ్యాకృతమైన యీజగత్తు సృష్టికి పూర్వము సద్వస్తువుగా నున్నట్లు నిశ్చయించి ప్రకృతమగు నా సద్వస్తువే సంకల్పపూర్వకముగ తేజస్సు మొదలగు వానిని సృష్టించినట్లు చూపుచున్నది. అటులనే యితర శ్రుతు లుగూడ "పరిదృశ్యమానమగు నీ జగత్తు సృష్టికిపూర్వము స్వగత సజాతీయ విజాతీయ భేదరహితమగు నాత్మగనే యుం డెను. దానికంటె భిన్నముగ చలించు నది మఱేదియును లేదు. ఆయాత్మ లోకములను సృజించెద నని సంకల్పించెను. ఆ

సూత్రార్థ సమన్వయము.

కలం పురుషం ప్రస్తుత్యాహ—'స ఈక్షాంచక్రే. సప్రాణమసృజతే'తి (ప్రశ్న.6-3) ఈక్షతేరితి చ ధాత్వర్థనిర్దేశోఽభిప్రేతః యజతేరితివత్, న ధాతునిర్దేశః. తేన 'యస్సర్వజ్ఞస్సర్వవిద్యస్య జ్ఞానమయం తపః. తస్మాదేతద్బ్రహ్మ నామ రూపమన్నం చ జాయత'

ఆత్మయె యీా లోకములను సృజియించెను" అని ఐతరేయ శ్రుతి వినవచ్చుచున్నది. ఇట్లీక్షాపూర్వకమగు సృష్టిని శ్రుతులు చెప్పుచున్నవి. షోడశకళోపేతు డగు పురుషు డనగా బ్రహ్మమునుగూర్చి ప్రస్తావించుచు, 'నతడు సంకల్పించెను. ప్రాణమును సృజియించెను' అని ప్రశ్నోపనిషత్తు పలుకుచున్నది.

[హిరణ్యగర్భుడు. శ్రద్ధ ఆకాశము వాయువు, అగ్ని, ఉదకముల, పృథివి. ఇంద్రియములు, మనస్సు, అన్నము, వీర్యము, తపస్సు, మంత్రములు, కర్మ లోకములు, నామ మనునవి షోదశకళలు.] యజ్ ధాతువునకు యాగకర్మమర్థము చెప్పినట్లు ఈక్షతేః యనుపదమునకు ఈక్షణము అనగా చూపు అనునర్థమభిప్రేత మగుచున్నది. కేవలధాతువు చెప్పబడుట లేదు. [అనగా ఈక్షించుట యను ధాతువును బోధింపక ఈక్షణధాత్వర్థమగు నీక్షణకర్మను బోధించుచున్నదని తాత్పర్యము] ఇట్లర్థగ్రహణముచేత ఎవడు సర్వజ్ఞుడు సర్వవేత్తయో ఎవ్వని తపస్సు జ్ఞానస్వరూపమో యతనివలన హిరణ్యగర్భుడు, నామము రూపము, అన్నము బుట్టుచున్నవని చెప్పి ముండక శ్రుతివాక్యము, సర్వజ్ఞుడగు నీశ్వరుడే జగత్కారణమని బోధించు నితరశ్రుతివాక్యములుగూడ నిచట నుదాహరింపదగి యున్నవి. [సర్వజ్ఞపదము సామాన్యవాచి; సర్వవిత్ పదము

(ముండ.1-1-9) ఇత్యేవమాదీన్యపి సర్వజ్ఞేశ్వరకారణపరాణి వాక్యాన్యుదాహర్తవ్యాని ।

యత్తూక్తం సత్త్వధర్మేణ జ్ఞానేన సర్వజ్ఞం ప్రధానం భవిష్యతీతి, తన్నోపపద్యతే. నహి ప్రధానావస్థాయాం గుణసామ్యాత్సత్త్వధర్మో జ్ఞానం సంభవతి. నన్వూక్తం సర్వజ్ఞానశక్తి

విశేషవాచి. రామకృష్ణాదులు నామములు. నీలపీతాదులు రూపములు. వ్రీహియవాదు లన్నము.]

అ॥ ఇట్లు వేదాంతములన్నియు నీక్షణాదిసృష్టికారణము బ్రహ్మమని చెప్పుచున్నవిగాని ప్రధానమును చెప్పుటలేదని సూత్రశబ్దార్థసమన్వయము చేయబడినది. సాంఖ్యులు ప్రధాన కారణత్వమునుగూర్చి చెప్పు యుక్తులకు సమాధానము చెప్ప వలసియున్నది. సత్త్వధర్మమగు జ్ఞానమువలన ప్రధానము సర్వజ్ఞ మగుచున్నదని వారివాదములో° ప్రధానము. అందుకు సమాధానము చెప్పబడుచున్నది.

(1) సత్త్వగుణధర్మమగు జ్ఞానముచే ప్రధానము సర్వజ్ఞమగుచున్నదను వాదము నిలువనేరదు. ప్రధానావస్థయందు సత్త్వరజస్తమోగుణములు సామ్యావస్థను జెంది యుండుటవలన కేవలసత్త్వగుణధర్మమగు జ్ఞానము సంభవముగాదు (2) ప్రధానము సర్వజ్ఞానశక్తి 'మంతమగుటవలన సర్వజ్ఞమని గౌణముగా చెప్పబడినదిగదా యను వాదముగూడ నిలువనేరదు. త్రిగుణములకు సామ్యము

ప్రధానముయొక్క సామ్యావస్థయందు సర్వజ్ఞత్వము సంభవముగాదు.

మత్త్వేన సర్వజ్ఞం భవిష్యతీతి తదపి నోపపద్యతే. యది గుణసామ్యే సతి సత్త్వవ్యపాశ్రయాం జ్ఞానశక్తిమాశ్రిత్య సర్వజ్ఞం ప్రధానముచ్యేత కామం రజస్తమోవ్యపాశ్రయామపి జ్ఞానప్రతిబంధశక్తిమాశ్రిత్య కించిజ్జ్ఞత్వముచ్యేత, అపి చ నాసాక్షికా సత్త్వవృత్తిర్జానాతినాభిధీయతే. న చాచేతనస్య ప్రధానస్య సాక్షిత్వమస్తి. తస్మాదనుపపన్నం ప్రధానస్య సర్వజ్ఞత్వం. యోగినాంతు చేతనత్వాత్సత్త్వోత్కర్షనిమిత్తం సర్వజ్ఞత్వముపపన్నమిత్యనుదాహరణం.

గలుగుచుండగా సత్త్వగుణమునొక్కదాని నాధారముచేసికొనిన జ్ఞానశక్తి నాశ్రయించి ప్రధానము సర్వజ్ఞమని చెప్పినచో, రజస్తమోగుణములరెంటి నాధారముచేసికొనియున్న జ్ఞానప్రతిబంధకశక్తి నాశ్రయించిన ప్రధానము కించిత్ జ్ఞమని యెక్కువగ జెప్పవలసివచ్చును (లి) మఱియు, సాక్షిసంబంధములేని కేవలసత్త్వవృత్తి తెలిసికొనుచున్నదని చెప్పవీలులేదు. ప్రధానమచేతనము. సాక్షిత్వమద్దానికిలేదు. [ఆత్మస్వయంప్రకాశస్వరూపము. అతని కాంతిప్రసారముచేతనే సర్వవ్యవహారము సంభవించుచున్నది. సర్వవ్యవహారమునకు నతడు సాక్షియై విషయి యనిబిలువబడుచున్నాడు, ఈవిషయమధ్యాస భాష్యమునందు వివరింపబడినది] అందువలన ప్రధానమునకు సర్వజ్ఞత్వము సంభవింపదు. యోగులు చేతనవంతులు. ప్రధానమువలె నచేతనములుగారు మిక్కుటమగు సత్త్వగుణసంపన్నతచే వారలకు సర్వజ్ఞత్వము సిద్ధించుచున్నదనునుదాహరణము ప్రకృతమునకుబనికిరాదు. [చైతన్యముతో గూడుకొనిన వానియొక్క సత్త్వోత్కర్ష సర్వజ్ఞత్వమున కుప

అథ పునః సాక్షినిమిత్తమీక్షితృత్వం ప్రధానస్యాపి కల్ప్యేత యథాగ్నినిమిత్తమయః పిండాదేః దగ్ధృత్వం. తథాసతి యన్నిమిత్తమీక్షితృత్వం ప్రధానస్య తదేవ సర్వజ్ఞం ముఖ్యం బ్రహ్మ జగతః కారణమితి యుక్తం।

యత్పునరుక్తం బ్రహ్మణోఽపి న ముఖ్యం సర్వజ్ఞత్వముపపద్యతే, నిత్యజ్ఞానక్రియత్వే జ్ఞానక్రియాంప్రతి స్వాతంత్ర్యా

కారకమగునుగాని యచేతనమునమగు ప్రధానమునకు గానేరదు. గుడ్డివానియెదుటనున్న నిలువుటద్దము తనికి నిరర్థకమగును. స్వయముగా లేకపోయినను] ఎఱ్ఱగాకాలిన యినుపగుండున కగ్నినిమిత్తమగు దహనశక్తివలెనే ప్రధానమునకు సాక్షినిమిత్తమగు నీక్షితృత్వము కల్పింపబడినను ప్రధానముయొక్క యీక్షితృత్వమునకు కారణమగు బ్రహ్మమే ముఖ్యమగు సర్వజ్ఞము, జగత్కారణము అనుట యుక్తము.

అ॥ ప్రధానమునకు గౌణముగాగాని ముఖ్యముగాగాని సర్వజ్ఞత్వ ముపపన్నముగాదని చూపబడినది. ఇక బ్రహ్మముయొక్క సర్వజ్ఞత్వముగూడ గౌణముగాని ముఖ్యముగాదను వాదమునకు సమాధానము చెప్పబడుచున్నది.

నిత్యమగు జ్ఞానక్రియకలిగియుండుట వలన బ్రహ్మమునకు జ్ఞానక్రియను గూర్చి స్వాతంత్ర్య మసంభవముగనుక ముఖ్యమగు సర్వజ్ఞత్వ మద్దానికి కలుగనేరదను నాక్షేపణకు సమాధానము చెప్పబడుచున్నది. ముందుగా పూర్వపక్షి

ంభవాదిత్యతోఽచ్యతే— ఇదం తావద్భవాన్ప్రష్టవ్యః. కథం నిత్య జ్ఞానక్రియత్వే సర్వజ్ఞత్వహానిరితి ; యస్య హి సర్వవిషయావభాస నక్షమం జ్ఞానం నిత్యమస్తి సోఽసర్వజ్ఞ ఇతి విప్రతిషిద్ధం; అనిత్య త్వే హి జ్ఞానస్య కదాచిజ్జానాతి కదాచిన్న జానాతీత్యసర్వజ్ఞత్వమపి స్యాత్. నాసౌ జ్ఞాననిత్యత్వే దోషోఽస్తి జ్ఞాననిత్యత్వే జ్ఞానవిషయః స్వాతంత్ర్యవ్యపదేశో నోపపద్యత. ఇతి చేత్, న ప్రతతౌష్ణ్య ప్రకాశేఽపి సవితరి దహతి ప్రకాశయతీతి స్వాతంత్ర్యవ్యపదేశ దర్శనాత్. నను సవితుర్దాహ్యప్రకాశ్యసంయోగే సతి దహతి ప్రకా.

నొకవిషయ మగుగవలసియున్నది. నిత్యమగు జ్ఞానక్రియ సర్వ జ్ఞత్వమున కెట్లుహానికరము? సర్వవిషయములను ప్రకాశింప సమర్థమగు నిత్యజ్ఞాన మెవరికిగలదో యతడు సర్వజ్ఞుడుకాడని పూర్వపక్షులు నిషేధించుచున్నారు. (4) జ్ఞానము నిత్యము కానిచో నొకప్పుడు దెలిసికొనుటయు మఱియొకప్పుడు దెలిసికొనకుండుటయు గల్గుటవలన సర్వజ్ఞత్వము సిద్ధింపక పోవచ్చును. జ్ఞానము నిత్యమగుచుండగా

బ్రహ్మముయొక్క యీక్షితృత్వము ముఖ్యము.

నిట్టిదోషముసంభవింపదు. జ్ఞానము నిత్య మగుచుండగా జ్ఞానవిషయమునుగూర్చి స్వాతంత్ర్యముండదనుట సరికాదు. నిరంత రమగు ప్రకాశము, ఉష్ణత్వముగలిగిన సూర్యుడు దహించు చున్నాడు, ప్రకాశించుచున్నాడని స్వాతంత్ర్య మతనికి జెప్ప బడుచున్నది. దాహ్యమగునట్టియు ప్రకాశ్యమగునట్టియు వస్తు సంయోగము గలిగినప్పుడే సూర్యుడు దహించుచున్నాడు, ప్రకాశింపచేయు చున్నాడని చెప్పశక్యము కావచ్చును.

శయతీతి వ్యపదేశస్స్యాత్. న తు బ్రహ్మణః ప్రాగుత్పత్తేర్జ్ఞానకర్మసంయోగోఽస్తీతి విషమో దృష్టాంతః, నాసత్యపి కర్మణి సవితా ప్రకాశత ఇతి కర్తృత్వవ్యపదేశదర్శనాత్. వమసత్యపి జ్ఞానకర్మణి బ్రహ్మణస్తదైక్షతేతి కర్తృత్వవ్యపదేశోపదేశోపపత్తేర్న వైషమ్యం. కర్మాపేక్షాయాం తు బ్రహ్మణః ఈక్షితృత్వశ్రుతయస్సుతరాముపపన్నాః. కింపునస్తత్కర్మ యత్ప్రాగుత్పత్తేరీశ్వరజ్ఞానస్య

సృష్టికిపూర్వము బ్రహ్మమునకు జ్ఞానక్రియాసంయోగము లేదుగావున సూర్యదృష్టాంత మిచట సరిపడుటలేదని యాక్షేపించుట యుక్తముకాదు. దహనప్రకాశనక్రియలయొక్క కర్మ లేనపుడుగూడ సూర్యుడు ప్రకాశించుచున్నాడని సూర్యునికి కర్తృత్వము చెప్పబడుచున్నది. ఆవిధముగనే జ్ఞానక్రియకు కర్మలేకపోయినను బ్రహ్మమాలోచించె నని యాలోచనక్రియకు బ్రహ్మకర్తృత్వము చెప్పశక్యమగుటచే సామ్యమే కలదు, వైషమ్యములేదు. ఆలోచించుట యనునది సకర్మకక్రియయగుటంజేసి [కర్మనపేక్షించినను] బహుస్యాం ప్రజాయేయేతి 'నేననేకముగ విస్తరించెదను, అని కర్మ కాన్పించుటచేత బ్రహ్మకీక్షితృత్వమును బోధించుశ్రుతులు మఱింత ననుకూలములగుచున్నవి. అటులయినచో సృష్టికి పూర్వ మీశ్వరజ్ఞానమునకు విషయమగు నాకర్మ ఏది? సత్యమని గాని యసత్యమనిగాని నిర్వచించుటకు శక్యముగానట్టియు అవ్యాకృతములై యభివ్యక్తములుగ జేయవలసినట్టియు నామరూపములని పలుకుచున్నాము. [సృష్టినిర్మాణము చేయుట యనుకర్మ మీశ్వరజ్ఞానవిషయము, అంతకుపూర్వ

విషయో భవతీతి. తత్త్వాన్యత్వాభ్యామనిర్వచనీయే నామరూపే అవ్యాకృతే వ్యాచికీర్షితే ఇతిబ్రూమః, యత్ప్రసాదాద్ధి యోగినామతీతానాగతవిషయం ప్రత్యక్షం జ్ఞానమిచ్ఛంతి యోగశాస్త్రవిదః; కిము వక్తవ్యం తస్య నిత్యసిద్ధేశ్వరస్య సృష్టిస్థితిసంహృతివిషయం నిత్యజ్ఞానం భవతీతి ।

మనభివ్యక్తముగానున్న నామరూపముల నభివ్యక్తముచేయుటయే సృష్టి. నామమన శబ్దజాలము. రూపమన పరిదృశ్యమానమగు జగత్తు. నామరూపములు రెండును సత్యమనిగాని యసత్యమనిగాని నిర్వచింపశక్యము గాదుగనుక యనిర్వచనీయములు. అనగా మిథ్యారూపములు. ఇట్టి నామరూపాభివ్యక్తి యీశ్వరునికి యీక్షణవిషయమగుచున్నది. ఎవ్వని యనుగ్రహమువలన యోగశాస్త్రవిదులు భూతభవిష్యద్వర్తమానముల దెలిసికొనగోరుచున్నారో అట్టి నిత్యసిద్ధునగు నీశ్వరునికి సృష్టిస్థితిలయములు నిత్యజ్ఞానవిషయములగుచున్నవని యిక చెప్పవలసినది యేమి యున్నది?

అ॥ బ్రహ్మమునకు ముఖ్యమగు నీక్షితృత్వము శాస్త్రయుక్తి సహితముగ సిద్ధముచేయబడినది. తరువాత శరీరాది సంబంధము లేకపోవుటచే బ్రహ్మమునకీక్షితృత్వము సంభవింపదను ప్రశ్నకుఁ బరిహారము చెప్పబడుచున్నది.

యదప్యుక్తం ప్రాగుత్పత్తేర్బ్రహ్మణశ్శరీరాదిసంబంధమంతరేణేక్షితృత్వమనుపపన్నమితి, న తచ్చోద్యమవతరతి, సవితృప్రకాశవద్బ్రహ్మణో జ్ఞానస్వరూపనిత్యత్వే జ్ఞానసాధనాపేక్షానుపపత్తేః. అపి చావిద్యాదిమతస్సంసారిణశ్శరీరాద్యపేక్షా జ్ఞానోత్పత్తిస్స్యాత్; 'న జ్ఞానప్రతిబంధకారణరహితస్యేశ్వరస్య. మంత్రౌ చేమావీశ్వరస్య శరీరాద్యనపేక్షతామనావరణజ్ఞానతాం చ దర్శయతః. "న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చదృశ్యతే, పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబల

---

(5) సృష్టికిపూర్వము బ్రహ్మమునకు శరీర సంబంధములేక నీక్షితృత్వము సంభవింపదని చెప్పబడిన పూర్వపక్షము పుట్టనేరదు. సూర్యుని ప్రకాశము వలెనే బ్రహ్మముయొక్క జ్ఞానస్వరూపము నిత్యమగుటవలన జ్ఞానసాధనము నపేక్షింపదు. అంతియకాదు. అవిద్యావృతుడగు సంసారియొక్క జ్ఞానోత్పత్తికి శరీరాదుల యపేక్ష కలుగవచ్చునుగాని జ్ఞానప్రతిబంధకమగు కారణములు లేని యీశ్వరునికి అట్లుకాదు. [సంసారియన జీవుడు. వస్తుతః ఆతడు నిత్యజ్ఞానస్వరూపుడు. అయినను అజ్ఞాననిమిత్తమగు మిథ్యాజ్ఞానాదులతనినావరించియున్నవి. ఈశ్వరుడవిద్యారహితుడు గనుక జ్ఞానప్రతిబంధకకారణము లతనికిలేవు.] ఈ మంత్రద్వయ మీశ్వరుని యొక్క శరీరాద్యనపేక్షకత్వమును అవిద్యచే నావరింపబడని జ్ఞానమును చూపుచున్నవి. ఈశ్వరునికి నావరణరూపమగు నజ్ఞానముగాని, ఇంద్రియాదికముగాని

ఈశ్వరుని జ్ఞానము శరీరాదుల నపేక్షింపదు.

...్రియా చే" (శ్వేత 6-8) తి. "అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుస్స శృణోత్యకర్ణః. స వేత్తి వేద్యం న చ తస్యాస్తి వేత్తా తమాహురగ్ర్యం పురుషం మహాంత" (శ్వేత. 3-19) మితి చ ।

పూ.పక్షీ : నను నాస్తి తావజ్జ్ఞానప్రతిబంధకారణవానీశ్వరాద న్యస్సంసారీ. 'నాన్యోఽతో ఽస్తిద్రష్టానాన్యోఽతో ఽస్తివిజ్ఞాతే'

లేదు. ఈశ్వరునికి శరీరముగాని యింద్రియములుగాని లేవు. 'ఆతనికి సమానుడుగాని ఆతనికంటె నధికుడుగాని కానరాడు. ఆతని మాయాశక్తి యాతనికార్యముకంటె భిన్నము. అనేక విధములుగ నున్నది' యనిశ్రుతులయందు వినవచ్చుచున్నది. 'జ్ఞానరూపమగు బలముచే చేయబడు నాతని సృష్టిక్రియ స్వభావసిద్ధమైనది' [అచేతనమగు] ప్రధానమునకు జ్ఞానబలము లేదుగనుక జగత్తద్దాని కార్యముకానేరదు.] 'అతడు కాలు సేతులు లేనివాడు; కాని పరుగెత్తువాడు, వస్తువులను గ్రహించువాడును ; కన్నులు లేనివాడయినను చూచుచున్నాడు ; కర్ణములు లేనివాడయినను వినుచున్నాడు. ఆతడు దెలిసికొనదగిన సర్వమును దెలిసికొనుచున్నాడు. అట్టి వానిని తెలిసికొనువాడు మఱియొకడులేడు. ఆతడు మొదటివాడును సర్వ విధముల గొప్పవాడునగు పురుషుడని చెప్పుచున్నారు.' [కనుక నీశ్వరుడు శరీరాదిసాధనములు లేకయే సర్వజ్ఞానక్రియోపేతుడగుచున్నాడు.]

(24)

(బృహ. 3-7-23) త్యాదిశ్రుతేః; తత్ర కిమిదముచ్యతే సంసారిణ శ్శరీరాద్యపేక్ష జ్ఞానోత్పత్తిర్నేశ్వరస్యేతి? ।

సిద్ధాంతీ : అత్రోచ్యతే—సత్యం నేశ్వరాదన్యస్సంసారీ, తథాపి దేహాదిసంఘాతోపాధిసంబంధ ఇష్యతఏవ ఘటగిరిగుహాద్యుపాధి సంబంధఇవ వ్యోమ్నః, తత్కృతశ్చ శబ్దప్రత్యయవ్యవహారలోకస్య దృష్టః 'ఘటచ్ఛిద్రం కరకచ్ఛిద్ర' మిత్యాదిరాకాశావ్యతిరేకేఽపి, తత్కృతా చాకాశే ఘటాకాశాదిభేదమిథ్యాబుద్ధిర్దృష్టా. తథేహాపి

పూ. పక్షి : అయితే జ్ఞానప్రతిబంధకారణము కలిగి యీశ్వరునికంటె భిన్నుఁడగు జీవుఁడనువాఁడు మఱియొకడు లేడుగదా? 'ఆతనికంటె భిన్నుడు చూచువాడును తెలిసికొను వాడును మఱియొకడు లేడని' శ్రుతిజెప్పుచున్నది. [ఈశ్వరుని కంటె భిన్నుడగు జీవుడు మఱియొకడు లేనపుడు] సంసారి యగు జీవుని జ్ఞానోత్పత్తి శరీరాదుల నపేక్షించుననియు నీశ్వరుని జ్ఞానమట్లాని నపేక్షింపదనియు నేల చెప్పుదురు ?

సిద్ధాంతి : ఇందుకు సమాధానము చెప్పబడుచున్నది. (6) నిజమే! ఈశ్వరునికంటె భిన్నుడగు జీవుడనువాడు లేడు. అయినను, దేహేంద్రియాది సంఘాత రూపమగు నుపాధిచేనైన భేదమును బట్టి జీవేశ్వరభేదము చెప్పబడుచున్నది.

జీవేశ్వర భేద ముపాధికల్పితము.

ఆకాశమునకు, ఘటము వడగల్లు గిరి గుహ మొదలగు నుపాధులచే భేదము గల్గుచున్నది. ఉపాధిచేఁ గల్పింపబడిన శబ్దము, దానిచే ద్యోతితమగు జ్ఞానమును పురస్కరించుకొని

దేహాదిసంఘాతోపాధిసంబంధావివేకకృతేశ్వరసంసారిభేద మిథ్యాబుద్ధిః. దృశ్యతే చాత్మన ఏవ సతో దేహాదిసంఘాతే అనాత్మన్యాత్మత్వాభినివేశో మిథ్యాబుద్ధిమాత్రేణ పూర్వపూర్వేణ, సతి చైవంసంసారిత్వే దేహాద్యపేక్షమీక్షితృత్వముపపన్నం సంసారిణః।

ఘటాకాశము, కరకాకాశము మొదలగు భేదవ్యవహారము ప్రపంచమునఁ గాన్పించుచున్నది, ఆకాశమునందిట్లు కల్పింపబడిన భేదము మిథ్యాజ్ఞానమనిగూడ కాన్పించుచున్నది. అటులనే జీవేశ్వరవిషయమున గూడ దేహేంద్రియముల సంఘాతమను నుపాధిసంబంధము నాత్మనుండి ప్రత్యేకించుటకు చేతకాకపోవుటవలన ఈశ్వరుడు జీవుడు భిన్నులను మిథ్యాజ్ఞాన మనాదిగ సంప్రాప్తమగుచున్నది. మిథ్యాబుద్ధివలన ననాత్మభూతములగువాని యందాత్మత్వబుద్ధి యుందొక మిథ్యాభిమానము లోకప్రసిద్ధముగ కాన్పించుచున్నది. ఈ విధముగ నాత్మకు సంసారిత్వము ప్రాప్తమగుచుండగ నతని యీక్షితృత్వము దేహముమీద నాధారపడుచున్నది.

అ॥ ఇక ప్రధానము త్రిగుణాత్మకమగుటచేత పరిణామయోగ్యత దానికి నున్నట్లేకాత్మకమగు పరబ్రహ్మమునకు లేకుండుటచే ప్రధానమే జగత్కారణము కావలయునను మిగిలిన వాదమున కిట్లు సమాధానము చెప్పబడుచున్నది.

యదప్యుక్తం ప్రధానస్యానేకాత్మకత్వాన్మృదాదివత్కారణత్వోపపత్తిర్నాసంహతస్య బ్రహ్మణ ఇతి, తత్ప్రధానస్యాశబ్దత్వేనైవ ప్రత్యుక్తం. యథాతు తర్కేణాపి బ్రహ్మణ ఏవ జగత్కారణత్వం నిర్వోఢుం శక్యతే, న ప్రధానాదీనామపి తథా ప్రపంచయిష్యతి న విలక్షణత్వాదస్యే (బ్ర. సూ. 2-1-4) త్యేవమాదినా.

పరిణామయోగ్యమగు ప్రధానమే జగత్కారణము కావలయును.

(7) అనేకాకారములు గలిగియుండుట వలన మృత్తిక మొదలగువానివలె ప్రధానమునకు జగత్కారణత్వము యుక్తిసహమగును గాని ఏకరూపమగు బ్రహ్మమునకది తగదను పూర్వవాది వాదమునకు ప్రధానము వేదమునందు చెప్పబడలేదనుటచేతనే సమాధానము చెప్పబడుచున్నది. బ్రహ్మమే జగత్కారణముగాని ప్రధానాదులు గావని యుక్తి చేతనుగూడ సమర్థించు విధానము "న విలక్షణత్వాదస్య" (2-1-4) అనుసూత్రమున విస్తరింపబడుచున్నది.

అ॥ ఈక్షితృత్వమచేతనమగు ప్రధానమునకు ఘటిల్లదు, చేతనమగు సత్పదార్థమునకే ఘటింపగలదను సద్వైతమత వాదమునకు సాంఖ్యులు మరియొక యాక్షేపణనుపపాదింపగా నందులకు సమాధానమును జెప్పుసూత్రమును ప్రవేశపెట్టుచున్నారు.

పూ. పక్షీ: అత్రాహ—యదుక్తం నాచేతనం ప్రధానం జగత్కారణమీక్షితృత్వశ్రవణాదితి, తదన్యథాప్యుపపద్యతే; అచేతనేఽపి చేతనవదుపచారదర్శనాత్, యథా ప్రత్యాసన్నపతనతాం నద్యాః కూలస్యాలక్ష్య 'కూలం పిపతిషతీ' త్యచేతనేఽపికూలే చేతనవదుపచారో దృష్టస్తద్వదచేతనేఽపి ప్రధానే ప్రత్యాసన్నసర్గే చేతనవదుపచారో భవిష్యతి 'తదైక్షతే'తి. యథా లోకే కశ్చిచ్చేతనః స్నాత్వా భుక్త్వా చాపరాహ్ణే గ్రామం రథేన గమిష్యామీతీక్షిత్వానంతరం తథైవ నియమేన ప్రవర్తతే, తథా ప్రధానమపి మహదాద్యాకారేణ నియమేన ప్రవర్తతే; తస్మాచ్చేతనవదుపచర్యతే.

అ॥ పూ. పక్షి : ఈక్షితృత్వము వినబడుటవలన నచేతనమగు ప్రధానము జగత్కారణము కానేరదను నాక్షేపణకు మరియొకవిధముగ సమాధానము చెప్పవచ్చును. అచేతనమగు ప్రధానమునం దీక్షితృత్వము ముఖ్యముగా గాకపోయినను గౌణముగానయినను సిద్ధముగుచున్నది.

ప్రధానమునకు యీక్షితృత్వము గౌణము కాకూడదా?

పడిపోవుటకు సిద్ధముగా నున్న నదియొడ్డును చూచి "నదియొడ్డు పడనిచ్ఛగించుచున్నదని యచేతనమగు నొడ్డునందు చేతనమునకువలెనే యిచ్ఛ గౌణముగ" నుపచరించుట చూచుచున్నాము. అదేరీతి నచేతనమగు ప్రధానమునందు గూడ సృష్టికాలమాసన్న మగుచుండ నది సంకల్పించుచున్నదియని గౌణముగ నీక్షణక్రియ సంభవింపవచ్చును. అది యెట్లన లోకమునందు చేతనుడగు నొకడు స్నానముచేసి భుజించి, మధ్యాహ్నము రథమెక్కి గ్రామమునకు బోదునని సంకల్పించి

కస్మాత్పునః కారణాద్విహాయ ముఖ్యమీక్షితృత్వమౌపచారికం కల్ప్యతే? ''తత్తేజ ఐక్షత'' 'తా ఆప ఐక్షంతే' తి (ఛాందో 6- 2- 3- 4) చాచేతనయోరప్తేజసోశ్చేతనవదుపచారదర్శనాత్; తస్మాత్సత్కర్తృకమపీక్షణమౌపచారికమితి గమ్యతే. ఉపచారప్రాయే వచనాదిత్యేవం,ప్రాప్తే ఇదంసూత్రమారభ్యతే।

తరువాత నా నియమము ననుసరించును. అట్టులనే ప్రధానము గూడ మహత్తు అహంకారము ఏకాదశేంద్రియములు, పంచతన్మాత్రలు పంచమహాభూతములు, మొదలగు నిఖిల జగదాకారమును నియమముగ ప్రవర్తింపజేయుచున్నది. అందువలన చేతనమువలెనే ప్రవర్తించుచున్నది. సాక్షాజ్జగత్కారణమగు ముఖ్యబ్రహ్మమును పరిత్యజించి యీక్షితృత్వమును గౌణముగ ప్రధానమునందేల కల్పింపవలెనంటిరేని 'ఆ తేజస్సు ఈక్షించినది ఆజలములు వీక్షించినవి' యని యచేతనములగు జలాగ్నులకు చేతనములకువలె నుపచారము కాన్పించుచున్నదిగదా. అందువలన బ్రహ్మమునందు గూడ నీక్షితృత్వమౌపచారికమని తెలియుచున్నది. వచనములన్నియు నౌపచారికత్వమునే సూచించుచున్నవి. [అనగా తేజోజలములచేతనములయినను నవి చూచుచున్నట్లు చెప్పబడుచున్నవి. ఇట్టి చూపు ఔపచారికముకాని ముఖ్యముకాదు. ఆరీతినే బ్రహ్మముయొక్క యీక్షణము గూడ నౌపచారికమేల కాకూడదు అని భావము. పూర్వపక్షమిట్లు సంప్రాప్తమగుచుండగా నీ సూత్రమారంభింపబడుచున్నది.

గౌణశ్చేన్నాత్మశబ్దాత్ (6)

యదుక్తం ప్రధానమచేతనం సచ్ఛబ్దవాచ్యం తస్మిన్నౌపచారికమీక్షితృత్వమప్తేజసోరివేతి తన్న. కస్మాత్? ఆత్మశబ్దాత్. 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీ'దిత్యుపక్రమ్య 'తదైక్షత' 'తత్తేజో సృజతే'తి (ఛాదో 6-2-1-3) తేజోఽబన్నానాం సృష్టిముక్త్వా, తదేవ ప్రకృతం సదీక్షితృ, తాని చ తేజోఽబన్నాని దేవతాశబ్దేన పరామృశ్యాహ— 'సేయం దేవతైక్షత''హంతాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీ'తి. (ఛాం6-3-2) తత్ర యది ప్రధానమచేతనం గుణవృత్త్యేక్షితృ

" తదైక్షత " అను మొదలగు వాక్యములయందలి యీక్షితృశబ్దము గౌణఃచేత్ = గౌణమంటిరేని, న = అది సరికాదు ఏలనన "ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా అను శ్రుతియందు జగత్కారణమునుగూర్చి ఆత్మశబ్దాత్ = ఆత్మశబ్దము ప్రయోగింపబడుటవలన ముఖ్యమగునీక్షితృత్వమే చెప్పవలెను.

సిద్ధాంతి: సచ్ఛబ్దముచే నచేతనమగు ప్రధానము చెప్పబడుచున్నదనియు, ఈక్షితృత్వమద్దానియం దౌపచారికముగ నప్తేజస్సులందు వలెనే చెప్పనోపు ననియు సాంఖ్యులు జేయు వాదమసంగతము. ఏలయన (8) ఆసందర్భమున ఆత్మశబ్దము వినబడుచుండుటవలన. ఛాందోగ్యము 6-2-1 మంత్రమున సృష్టికిపూర్వము పరిదృశ్యమానమగు నీ జగత్తంతయు సన్మాత్రముగనుండెనని చెప్పి తరువాత

ఆత్మ యీక్షణకర్తయని శ్రుతులుపల్కుచున్నవి.

కల్ప్యేత తదేవ ప్రకృతత్వాత్సేయం దేవతేతి పరామృశ్యేత, న తదా దేవతా జీవమాత్మశబ్దేనాభిదధ్యాత్. జీవో హి నామ చేతనశ్శరీరాధ్యక్షః ప్రాణానాం ధారయితా ప్రసిద్ధేర్నిర్వచనాచ్చ. స కథమచేతనస్య ప్రధానస్యాత్మా భవేత్? ఆత్మా హి నామ స్వరూపం. నాచేతనస్య ప్రధానస్య చేతనో జీవః స్వరూపం భవితుమర్హతి; ।

నాసద్వస్తువే యీక్షణముచే తేజస్సును, జలములను అన్నములను సృజించెనని చెప్పబడియున్నది. అసద్వస్తువే ప్రకృతమగు నీక్షణకర్త. తృతీయఖండయం దీసద్వస్తువే దేవతాశబ్దముచే పరామర్శింపబడి, యిట్టిదేవతయే తనజీవస్వరూపమున తేజోజలాన్నములను ప్రవేశించి వానిని నామరూపములచే నభివ్యక్తముచేయ తలంచినట్లు చెప్పబడినది. ప్రధానమగు నచేతనమునకు గౌణముగ నీక్షితృత్వము కల్పించినచో, నదియే ప్రకృతమగుటచే సేయందేవతా "ఆయీ దేవతయే" యనుపదములచే ప్రధానమే పరామర్శింపబడవలసియుండెను. అపుడు ప్రధానమగు దేవత తనను జీవశబ్దముచే చెప్పుకొనును. ఏలనన! లోకప్రసిద్ధివలననేమి [ప్రాణధారణమునందు జీవశబ్దము అను] శబ్దముయొక్క వ్యుత్పర్థము చేతినయిననేమి జీవుడు చేతనుడు, శరీరాధ్యక్షుడు ప్రాణములను ధరించువాడగును. అట్టి జీవుడచేతనమగు ప్రధానమున కాత్మ యెట్లు కాగలడు? ఆత్మయనగా స్వస్వరూపము. చేతనమగుజీవు డచేతనమగు ప్రధానమునకు స్వరూపము కానేరడు.

అథ తు చేతనం బ్రహ్మ ముఖ్యమీక్షితృ పరిగృహ్యేత, తస్య జీవవిషయ ఆత్మశబ్దప్రయోగ ఉపపద్యతే. తథా 'స య ఏషో౽ణిమైతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో' (ఛాం.6-4-3) ఇత్యత్ర స ఆత్మేతి ప్రకృతం సదణిమానం ఆత్మశబ్దేనోపదిశ్య 'తత్త్వమసి శ్వేతకేతో' ఇతి చేతనస్య శ్వేతకేతోరాత్మత్వేనోపదిశతి ।

అట్లుగాక, (2) చేతనమగు బ్రహ్మము ప్రకారణవిషయమగు ముఖ్యమయిన నీక్షణకర్తగ గ్రహించినచో, నద్దానికి జీవరూపమున ఆత్మశబ్దము ప్రయోగ ముపపన్నమగును. అది యెటులనిన ఓయి! శ్వేతకేతూ! ఈసద్వస్తువు మిక్కిలి యణుపరిమాణము గలది. అది జగత్తునకు మూలకారణము, అసద్వస్తువుచేతనే జగత్తంతయు నాత్మవంతమగుచున్నది. ఆత్మయనునది యింతకంటె వేఱొకటి లేదు. ఏ యాత్మచే నీజగత్తంతయు నాత్మవంతమగుచున్నదో యదియే సద్వస్తువు. అదియే పరమార్థసత్యము. ఆసత్పదార్థమే నీవగుచున్నావు." (ఛాం. 6-14-3) అని ప్రకృతము సూక్ష్మమునగు సద్వస్తువే స ఆత్మా = ఆ ఆత్మయని ఆత్మశబ్దముచే నుపదేశించి అసద్వస్తువే శ్వేతకేతువను నీవగుచున్నావని చేతనుడగు శ్వేతకేతువున కాత్మత్వము నుద్దాలకు డుపదేశించెను.

అ॥ అప్తేజస్సులకు గౌణముగ నీక్షితృత్వము చెప్పబడినదిగదాయను నాక్షేపణకు జబాబు చెప్పబడుచున్నది.

అప్తేజసోస్తు విషయత్వాదచేతనత్వం నామరూప వ్యాకరణాదౌ చ ప్రయోజ్యత్వేనైవ నిర్దేశాత్. న చాత్మశబ్ద వత్కించిన్ముఖ్యత్వకారణమస్తీతి యుక్తం కూలవద్గౌణత్వమీక్షితృత్వస్య. తయోరపి సదధిష్ఠితత్వాపేక్షమేవేక్షితృత్వం. సతస్త్వాత్మశబ్దాత్ నగౌణమీక్షితృత్వమిత్యుక్తం।

---

(8) ఆత్మకంటె విలక్షణము లగు నప్తేజస్సు లాత్మ యొక్క యీక్షణక్రియకు విషయములై సృష్టిరూపమగు నామరూప ప్రవేశ నియమనక్రియలయం దుపయోగపడుచున్నట్లు నిర్దేశింపబడినవి. కనుక నవి యచేతనములు. 'తత్తేజ ఐక్షన్త, ఆప ఐక్షన్త' యను స్థలములయందు ముఖ్యమగు నీక్షితృత్వము నాత్మకువలెనే వానికి చెప్పుటకు కారణము కానరాకున్నది. కనుక కూలమునకువలే నీక్షితృత్వము గౌణముగ నవ్వానికి నాపాదింపబడినది. [చేతనముకాని వస్తువుచేతనమువలె కార్యము నాచరించునట్లు చెప్పుట గౌణమనబడును.] ఆ ప్తేజస్సులకు సత్పదార్థమే యధిష్ఠానమగుట వలన నినుము కాల్చుచున్నది యన్నట్లు సత్తుయొక్క యీక్షితృత్వము వానియం దారోపింపబడుచున్నది. కనుక ఆత్మశబ్దము వినబడుటవలన నీక్షితృత్వము గౌణము కానేరదని చెప్పబడినది.

ఆప్తేజస్సులయందు యీక్షితృత్వ మారోపితము.

అ॥ ప్రధానమున కీక్షితృత్వము గౌణముగ చెప్ప వచ్చునను వాదము త్రోసివేయబడినది. ఆత్మశబ్దము జీవుని

పూ.పక్షి: అథోచ్యేత—అచేతనేఽపి ప్రధానే భవత్యాత్మశబ్దః, ఆత్మనస్సర్వార్థకారిత్వాద్యథా రాజ్ఞస్సర్వార్థకారిణి భృత్యే భవత్యాత్మశబ్దో 'మమాత్మా భద్రసేన' ఇతి. ప్రధానం హి పురుషస్యాత్మనో భోగాపవర్గౌ కుర్వదుపకరోతి, రాజ్ఞ ఇవ భృత్యస్సంధివిగ్రహాదిషు వర్తమానః. అథవైక ఏవాత్మశబ్దశ్చేతనాచేతనవిషయో భవిష్యతి 'భూతాత్మా చేంద్రియాత్మా' చేతి ప్రయోగదర్శనాత్. యథా ఏక ఏవ జ్యోతిశ్శబ్దః క్రతుజ్వలనవిషయః. తత్ర కుత ఏతదాత్మశబ్దాదీక్షతేరగౌణత్వమిత్యత ఉత్తరం పఠతి ।

యందుపపన్నమగును గాని యచేతనమగు ప్రధానమునందు కానేరదను వాదమునకు ఆపదము గౌణముగ ప్రధానము నం దుపచరించునని పూర్వపక్షి ఆక్షేపించుచున్నాడు.

పూ.పక్షి: అట్లుకానిచో నాత్మశబ్ద మచేతనమగు ప్రధాన పరముగ గూడ నుపయోగించుచున్నది. ఏలనన! ఆత్మశబ్దమున కనేకార్థములుగలవు. సర్వార్థసాధకుడగు భృత్యునిగూర్చి "ఈభద్రసేనుడు నాకాత్మయగుచున్నాడని" రాజు చెప్పునట్లే సర్వప్రయోజనములయం దుపకరించుట వలన పురుషునకు ప్రధానమాత్మ యగుచున్నది. రాజునకు సంధివిగ్రహముల యందు వ్యవహరించు భృత్యునివలె ప్రధా

ఆత్మశబ్దమును ప్రధానముగ గ్రహించుటకు కారణములు

తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్ (7)

న ప్రధానమచేతనం ఆత్మశబ్దాలంబనం భవితుమర్హతి. 'సఆత్మే'తి ప్రకృతం సదణిమానమాదాయ 'తత్త్వమసి శ్వేతకేతో'

నము పురుషుని భోగాపవర్గములను కలిగించుచు నుపకరించు చున్నది. [బంధమోక్షములకు గుణత్రియము కారణమగుట వలన ప్రధానము భోగమోక్షములను కలిగించుచున్నట్లు చెప్ప బడుచున్నది. (2) అట్లుకానిచో ఆత్మశబ్దము చేతనాచేతము లను చెప్పును. భూతాత్మా ఇంద్రియాత్మా యనిప్రయోగ ములు కాన్పించుచున్నవి. ఒకే జ్యోతిశ్శబ్దము జ్యోతిష్టోమా దిక్రతువును అగ్నిని గూడ బోధించుటలేదా! [అనగా నాత్మ శబ్దమనేకార్థమగుటచే కేవల చేతనమునందుమాత్రమేగాక గౌణముగగూడ వాడవచ్చుననియు, అంతియగాక చేతనా చేతనముల రెంటియందు వాడవచ్చు ననియు పూర్వపక్ష తాత్పర్యము.] ఈ ప్రకారము ఆత్మశబ్ద ప్రయోగము వలన నీక్షితృత్వమునకు ముఖ్యార్థ మేల గ్రహింపవలెనను ప్రశ్నకు సమాధానమును చెప్పుచున్నారు.

తత్ నిష్ఠస్య = ఆత్మశబ్దముచే పరామర్శింపబడిన ఆసద్వస్తునందు నిష్ఠుడైనవానికి మోక్ష ఉపదేశాత్ = మో క్షము గల్గునని శ్రుతి యుపదేశించుటవలన ప్రధానము నాత్మ శబ్దముచే జెప్పవీలులేదు.

ఇతి చేతనస్య శ్వేతకేతోర్మోక్షయితవ్యస్య తన్నిష్ఠతాముపదిశ్య. 'ఆచార్యవాన్ పురుషో వేద' 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యేఽథసంపత్స్యే' (ఛాందో 6-14-2) ఇతి మోక్షోపదేశాత్ ।

యది హ్యచేతనం ప్రధానం సచ్ఛబ్దవాచ్యం తదసీతి గ్రాహయేత్ ముముక్షుం చేతనం సంతమచేతనోఽసీతి, తదా విపరీతవాది శాస్త్రం పురుషస్యానర్థాయేత్యప్రమాణం స్యాత్; న తు నిర్దోషమిదం

అచేతనమగు ప్రధాన మాత్మశబ్దవాచ్యము కాదగదు. ఛాందోగ్యము 6- 8- 7 మంత్రమున ప్రకృతము

సూత్రార్థము

సూక్ష్మమునగు సద్వస్తువును గ్రహించి, "ఓయి శ్వేతకేతూ! ఆసద్వస్తువు నీవే యగుచున్నావు" అని మోక్షమును బొందింపనున్నాడగు శ్వేతకేతువును బోలు జీవునియొక్క ఆత్మనిష్ఠత్వము బోధింపబడినది. 6–14–2 మంత్రమున "ఆచార్యోపదేశమును బడసిన పురుషుడు దెలిసికొనుచున్నాడు. అతడెంతకాలము శరీరమునుండి వేఱుగాడో అంతకాలము ప్రారబ్ధానుభవమనియు, శరీరపాతానంతరము సత్పదార్థమును బొందగలడనియు మోక్షోపదేశము చేయబడినది.

(1) అచేతనమగు ప్రధానమును సచ్ఛబ్దార్థముగా గ్రహించి యదియే నీవగుచున్నావు, అని శాస్త్రముపదేశించినచో మోక్షము నిచ్ఛగించు చేతనుని 'నీవు అచేతనుడ వయితివని' చెప్పినటులగును. అపుడు చేతనుడచేతన

శాస్త్రమప్రమాణం కల్పయితుం యుక్తం. యది చాజ్ఞస్య సతో ముముక్షోరచేతనమనాత్మానమాత్మేత్యుపదిశేత్. ప్రమాణభూతం శాస్త్రం, స శ్రద్దధానతయాంధగోలాంగూలన్యాయేన తదాత్మదృష్టిం న పరిత్యజేత్, తద్వ్యతిరిక్తం చాత్మానం న ప్రతిపద్యేత; తథాసతి మోక్షాద్విహన్యేత అనర్థం వా ఋచ్ఛేత్. తస్మాద్యథా స్వర్గాద్యర్థినోఽగ్నిహోత్రాదిసాధనం యథాభూతముపదిశతి, తథా

మని విపరీతమును బల్కు శాస్త్రము పురుషునికి ననర్థకమైన యప్రమాణముకాగలదు. నిర్దుష్టమగు శాస్త్రమున కప్రామాణ్యమును గల్పించుట యుక్తముకాదు. ఏలనన! ముముక్షువగు నజ్ఞానికచేతనము, అనాత్మమునగునది ఆత్మయని ప్రమాణభూతమగు శాస్త్రముపదేశించినచో శాస్త్రమునందు శ్రద్ధగలిగిన ముముక్షువు దుష్టమైన ఆవు తోకనుబట్టుకొని స్వగృహముచేరగోరిన గ్రుడ్డివానివలె నచేతనమే యాత్మయను బుద్ధిని విడువడు. అచేతనముకంటె భిన్నమగు నిజమగు నాత్మను బొందనేరడు. [మోసగానిచే నుపదేశింపబడిన గ్రుడ్డివాడొక డరణ్యమునుండి స్వగృహము చేరుటకు గోలాంగూలమును గట్టిగబట్టుకొనెను. ఆయావు బెదిరి తనమార్గమున బోక నటునిటు పరుగులిడుచు ఆగ్రుడ్డివానిని తన్నసాగెను. ఆతడు స్వగృహము చేరకపోగా నిక్కట్టుల పాలయ్యెను. అటులనే ఆచేతనమే యాత్మయని దెలిసికొనిన శ్రద్ధావంతుడగు ముముక్షువు గోలాంగూలమును బట్టుకొనిన గ్రుడ్డివానిగతిని బొందును.] ఇట్లగుచుండ పురుషార్థమునుండి భ్రష్టుడగును. అనర్థమునుగూడ బొందును. అందువలన శాస్త్రము

ముముక్షోరపి 'స ఆత్మా' 'తత్త్వమసి శ్వేతకేతో' ఇతి యథా భూతమేవాత్మానముపదిశతీతి యుక్తం. ఏవం చ సతి తప్తపరశుగ్రహణమోక్షదృష్టాంతేన సత్యాభిసంధస్య మోక్షోపదేశ ఉపపద్యతే. అన్యథాహ్యముఖ్యే సదాత్మతత్త్వోపదేశే 'అహముక్థమస్మీతి విద్యా' (ఐత. 2-1-2-6) దితివత్సంపన్మాత్రమిదమనిత్య

స్వర్గమును గోరినవానికి యథాభూతమగు నగ్నిహోత్రాది సాధనము నెట్లుపదేశించుచున్నదో అటులనే ముముక్షువునకు గూడ "ఓయి శ్వేతకేతూ! అదియె ఆత్మ, అదియే నీవగుచున్నావు" అని యనుట యుక్తము. ఇట్టి సందర్భమున ఛాందోగ్యము 6–15 ప్రపాఠకమున నుదాహరింపబడిన తప్తపరశుగ్రహణమను మోక్షదృష్టాంతముచే సత్యమునందభినివేశముగలవానికి మోక్షోపదేశము సంభవమగును. [తాను చౌర్యము చేయలేదను దృఢవిశ్వాసముగలవాడు, కాలిన యినుమును పట్టుకొనుసంతటి విషమపరీక్షకుగూడ లోనగును. అటులనే స్వీయమగు నాత్మనిష్ఠయందు దృఢవిశ్వాసము గలవానికి అథసంపత్స్యే యని యాత్మోపదేశము కుదురును.] అట్లుగాక గౌణమగు ప్రధానమాత్మయని తత్త్వోపదేశము చేయబడినచో నేను ప్రాణమునయితినని తెలిసికొనవలయునను సంపదుపాసనమునందువలె నిట్టియుపదేశ మనిత్యఫలకము కాగలదు. [ఒకవస్తువునందు లేనిగుణము నాపాదించి ఆపాదించిన గుణసంపత్తిచే నద్దాని నుపాసించుట సంపదుపాసనమన బడును. ప్రాణమాత్మయని యుపాసించుటవలన ముఖ్యాత్మ

ఫలం స్యాత్. తత్ర మోక్షోపదేశో నోపపద్యేత; తస్మాన్న పదణి మన్యాత్మశబ్దస్య గౌణత్వం. భృత్యే తు స్వామిభృత్యభేదస్య ప్రత్యక్షత్వాదుపపన్నో గౌణ ఆత్మశబ్దో మమాత్మా భద్రసేన ఇతి. అపి చ క్వచిద్గౌణశ్శబ్దో దృష్ట ఇతి నైతావతా శబ్దప్రమాణకేఽర్థే గౌణీ కల్పనా న్యాయ్యా సర్వత్రానాశ్వాసప్రసంగాత్ ।

యత్తూక్తం చేతనాచేతనయోస్సాధారణ ఆత్మశబ్దః

సిద్ధి కలుగదు.] అట్టి ఫలమునందు మోక్షోపదేశము సంభవింపదు. అందువలన సూక్ష్మము సదభిన్నమునగు నాత్మశబ్దమునందు గౌణార్థము ప్రసిద్ధముగాదు.

వివ॥ (2) [భృత్యునివిషయమై స్వామికిని భృత్యునికిని గల భేదము ప్రత్యక్షమగుటవలన భద్రసేనుడు నా ఆత్మయని యాత్మశబ్దమునకు గౌణార్థముపపన్నమగుచున్నది. మఱియు నేదోయొక చోట గౌణార్థము పపన్నగుచున్నంత మాత్రముచేత వేదమే ప్రమాణముగాగల విషయమునందు గౌణార్థకల్పనము న్యాయముగాదు. అట్లయినచో నంతయు నవిశ్వాసమున కాస్పదమగును.

వేదములగూర్చి గౌణార్థకల్పనము చేయరాదు.

అ॥ శబ్దముల కనేకార్థములుండుటచే ఆత్మశబ్దమునకు గూడ ననేకార్థముల కల్పింపదగునను వాదమును నిరసించుచున్నారు.

వివ॥ (3) జ్యోతిశ్శబ్దము క్రతువునందును అగ్నియందును ఉపయోగించినట్లు ఆత్మశబ్దము చేతనాచేతనముల

ఃరితుజ్వలనయోర్జ్యోతిశ్శబ్ద ఇవేతి. తన్న. అనేకార్థత్వస్యాన్యాయ్య త్వాత్. తస్మాచ్చేతనవిషయ ఏవ ముఖ్య ఆత్మశబ్దశ్చేతనత్వోపచా రాద్భూతాదిషు ప్రయుజ్యతే భూతాత్మాచేంద్రియాత్మాచేతి చ. సాధారణత్వేఽప్యాత్మశబ్దస్య న ప్రకరణముపపదం కించిన్నిశ్చా యకమంతరేణాన్యతరవృత్తితా నిర్ధారయితుం శక్యతే. ఇ చాత్రాచే

రెండింటికిని సాధారణమను వాదము సరికాదు. శబ్దమున కనేకార్థముల కల్పించుట న్యాయముగాదు. అందువలన నాత్మ శబ్దముయొక్క ముఖ్యార్థము చేతనవిషయమే యగుచున్నది. చేతనత్వమును భూతాదులయం దారోపించుటచేత భూతాత్మా ఇంద్రియాత్మా యని గౌణముగ ప్రయోగింప బడుచున్నది. [అనగా నాత్మశబ్దమునకు చేతనమునందు ముఖ్యార్థము చేతనసంబంధముగల భూతాదులయందు గౌణా ర్థము గలుగుచున్నదియని వ్యవస్థచేయబడుచున్నది. ఒకవేళ ననేకార్థములు కాస్పదమై ఆత్మశబ్దము] చేతానాచేతములకు సాధారణమైనను, అర్థనిశ్చయముచేయగల ప్రకరణమో మఱియొక యుపపదమో లేక యేదోయొక యర్థకల్పనము చేయుటకు శక్యముగాదు. ప్రస్తుతమున ఆత్మశబ్ద మచేతన పరమని నిశ్చయింపగల కారణమెద్దియును లేదు. [ప్రకరణసంద ర్భమునుబట్టి విచారింపగా] ప్రకృతమున ఈతఁడొక ర్త సద్వస్తువు. సన్నిహితముగ నున్నవాడు చేతనుడగు శ్వేతకేతువు. చేతనుడగు శ్వేతకేతు వుయొక్క స్వరూప మచేతనము గానేరదని యిదివరకేచూప

అనేకార్థకములగు శబ్దముల అన్యతరార్థము ప్రకరణముచే నిశ్చయింపవలెను.

తనస్య నిశ్చాయకం కించిత్కారణమస్తి. ప్రకృతంతు సదీక్షితృ సన్నిహితశ్చ చేతనశ్శ్వేతకేతుః, న హి చేతనస్య శ్వేతకేతోర చేతన ఆత్మా సంభవతీత్యవోచామ. తస్మాచ్చేతనవిషయ ఇహాత్మ శబ్దఇతి నిశ్చీయతే. జ్యోతిశ్శబ్దోఽపి లౌకికేన ప్రయోగేణ జ్వలన ఏవ రూఢోఽర్థవాదపరికల్పితేన తు జ్వలనసాదృశ్యేన క్రతౌ ప్రవృత్త ఇత్యదృష్టాంతః. అథవా పూర్వసూత్ర ఏవాత్మశబ్దం నిరస్తసమస్తగౌణత్వసాధారణత్వాశంకతయా వ్యాఖ్యాయ, తతస్స్వ తంత్ర ఏవ ప్రధానకారణనిరాకరణహేతుర్వ్యాఖ్యేయః. 'తన్ని

గ్రహించబడినది. కనుక నచ్చట ఆత్మశబ్దము చేతనవిషయమేయని నిశ్చయింపబడుచున్నది. [అనగా ప్రకరణమునుబట్టి యాత్మశబ్దమచేతనపరము కాకపోగా చేతనపరమేయని నిశ్చయింపవలసి వచ్చుచున్నది. ప్రతిపక్షులచే నుదాహరణగా గ్రహింపబడిన] జ్యోతిశ్శబ్దముగూడ లోకమునందలి వాడుకచే నగ్నియందే రూఢమగుచున్నది. అగ్ని జ్వలనసామ్యమును బట్టి క్రతువునం దర్థవాదముచే ప్రవృత్తమగుచున్నది. కనుక ఇది సరియైన దృష్టాంతముకానేరదు.

ఇట్లుకానిచో పూర్వసూత్రమునందే ఆత్మశబ్దము గౌణమా, సాధారణమా యను సమస్త సందేహములు తొలగింపబడినవి, ఇచట ప్రధానము జగత్కారణమను వాదమును నిరాకరించుటకీసూత్రము రచియింపబడినదని వ్యాఖ్యానింపదగును. [అనగా పూర్వసూత్రమున ప్రధాన మీక్షణకర్తగాదనుటకు ఆత్మశబ్దాత్ అని చెప్పబడిన ఆత్మ యొక్క జగత్కారణత్వ మీసూత్రమున సాధింపబడినది.

ష్ఠస్య మోక్షోపదేశా'దితి. తస్మాన్నాచేతనం ప్రధానం సచ్ఛబ్ద వాచ్యం ।

కుతశ్చ న ప్రధానం సచ్ఛబ్దవాచ్యం?—

హేయత్వావచనాచ్చ (8)

యద్యనాత్మైవ ప్రధానం సచ్ఛబ్దవాచ్యం 'స ఆత్మా 'తత్త్వమసీ' తీహోపదిష్టం స్యాత్; స తదుపదేశశ్రవణాద

అట్లుకానిచో, ఆత్మనిష్ఠునికి మోక్షోపదేశము చేయబడుట వలన ప్రధానము ముఖ్యముగాగాని గౌణముగాగాని యాత్మ గానేరదని స్వతంత్రముగాగూడ వ్యాఖ్యానముచేయఁదగునని తాత్పర్యము.]

ప్రధానము సచ్ఛబ్దవాచ్యము మఱియింకేకారణము వలన గాదనిన [సత్పదార్థముచే నరుంధతీన్యాయానుసార ముగ మున్ముందు ప్రధానమాత్మయని యుపదేశించి తరు వాత ప్రధానమాత్మగాదు దానిదగ్గరనున్న మరియొకటి యాత్మయని యుపదేశింపవచ్చునుగదా యను పూర్వపక్ష మును శంకించి అందుకు సమాధానముచెప్పు సూత్రము ప్రవేశపెట్టబడుచున్నది.]

అనాత్మయగు ప్రధాన మరుంధతీన్యాయముచే నాత్మ యని ముందుగా నుపదేశింపబడుచున్నదనిన హేయత్వ అవచనాత్ చ = చూపించినదానిని త్రోసివేయుమని చెప్పు పదములు చెప్పబడకపోవుటవలనకూడ ప్రధానమాత్మకాదు.

నాత్మజ్ఞతయా, తన్నిష్ఠో మాభూదితి, ముఖ్యమాత్మానముపది దిక్షు శాస్త్రం తస్య హేయత్వం బ్రూయాత్. యథా అరుంధతీం దిదర్శయిషుస్తత్సమీపస్థాం స్థూలాం తారామముఖ్యాం ప్రథమ మరుంధతీతి గ్రాహయిత్వా, తాం ప్రత్యాఖ్యాయ, పశ్చాదరుంధతీ మేవ గ్రాహయతి; తద్వన్నాయమాత్మేతి బ్రూయాత్, న చైవ

స ఆత్మా తత్త్వమసి' యనువాక్యము నందు అనాత్మయగు ప్రధానమే సచ్ఛబ్దవాచ్యముగనుపదేశింపబడి నచో, ఆయుపదేశమును వినినశిష్యుడు అనాత్మయగు ప్రధా నమే సచ్ఛబ్దవాచ్యమగు నాత్మగా దెలిసికొని దానియందే బుద్ధిని నిలిపినవాడు కాగలడు. అట్టి అపాయమును దొల గించుటకై ముఖ్యమగు నాత్మనుపదేశింపగోరిన గురువు ప్రధానమాత్మకాదని చెప్పవలసియుం

సూత్రార్థము.

డును. వివాహసమయమున అరుంధతీనక్షత్రమును జూప గోరిన బురోహితుడు ఆ నక్షత్రసమీపముననుండి స్పష్టముగ గాన్పించు అముఖ్యమగు మఱియొక నక్షత్రమునుజూపి దానిని బాగాచూచినతరువాత అది యరుంధతి కాదని చెప్పి తరువాత సూక్ష్మము, ముఖ్యమునగు నరుంధతీ నక్షత్రమును చూపును. అటులనే ముందు ఆత్మగా బోధింపబడినది నిజ మైన యాత్మగాదని యుపదేశింపవలసియుండెను. కాని యట్లు చెప్పియుండలేదు; ఛాందోగ్య మారవప్రపాఠకమంతయు

మవోచత్, సన్మాత్రాత్మావగతినిష్ఠైవ హి షష్ఠప్రపాఠకే పరిసమాప్తిర్దృశ్యతే।

చ-శబ్దః ప్రతిజ్ఞావిరోధాభ్యుచ్చయప్రదర్శనార్థః, సత్యపి హేయత్వవచనే ప్రతిజ్ఞావిరోధః ప్రసజ్యేత. కారణవిజ్ఞానాద్ధి సర్వం విజ్ఞాతమితి ప్రతిజ్ఞాతం—'ఉత తమాదేశమప్రాక్ష్యః

నాత్మస్వరూప సద్వస్తునిష్ఠ నొకదానిని మాత్రమే దెలియచేసి ముగిసినది.

అ॥ సూత్రమునందలి చశబ్దార్థమును వివరించుచున్నారు.

చశబ్దార్థము.

చశబ్దము [ఏకవిజ్ఞానముచే సర్వవిజ్ఞానము గలుగునని] మున్ముందు చేయబడిన ప్రతిజ్ఞకు భంగము నిక్కముగ సంభవించునని చూపుచున్నది. హేయత్వ వాక్యమున్నను నీప్రతిజ్ఞావిరోధము సంభవించును. కారణమును దెలిసికొనినచో కార్యమగు సర్వము దెలియబడినదియె యగునని ప్రతిజ్ఞ చేయబడెను. దేని విజ్ఞానముచేత వినబడనిది వినబడినది యగుచున్నదో, మననము చేయబడనిది మననము చేయబడినదగుచున్నదో, తెలియబడనిది తెలియబడినది యగుచున్నదో అట్టి యుపదేశమును నీవు మీ గురువుల నడిగితివా యని ఉద్దాలకుడు శ్వేతకేతునడుగ అట్టి యుపదేశ మెటుల సంభవింపగలదని శ్వేతకేతు ప్రశ్నింప, "కారణమైన ఒక మృత్పిండజ్ఞానముచే మృద్వికారమగు ఘటశరావాదిసమస్తకార్యము తెలియబడినదియగుచున్నది. కార్య

యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాత'మితి; 'కథం ను భగవస్స ఆదేశో భవతీ'తి; 'యథా సోమ్యైకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్, వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవసత్యం' 'ఏవం సోమ్య స ఆదేశో భవతీ'తి (ఛాందో. 6-1-3) వాక్యోపక్రమే శ్రవణాత్. న చ సచ్ఛబ్దవాచ్యే ప్రధానే భోగ్యవర్గకారణే హేయత్వేనాహేయత్వేన

రూప మంతయు వాక్కుచే బయలువెడలి నామరూపవికార మాత్రమే యగుచున్నది. మృత్తికమాత్రమే సత్యమగుచున్నది. ఓయి ప్రియదర్శనా ఈరీతినే యా యుపదేశము సంభవమగుచున్నది" యని ఉద్దాలకుడు వివరించెను. [ఇట్లు కారణమగు సత్పదార్థము నొక్కదానిని దెలిసికొనినచో కార్యమగు సర్వము దెలియునని చెప్పబడిన ప్రతిజ్ఞ వివరింపబడెను. ప్రతిజ్ఞనువివరించు నిట్టి వాక్యము షష్ఠప్రపాఠకారంభమున వినబడుచున్నది. [ప్రధానమే సచ్ఛబ్దవాచ్యముగ చెప్పబడినచో చేయబడిన యేకవిజ్ఞాన ప్రతిజ్ఞ భంగము కాగలదు. ఎట్లనిన] ప్రధానమే సచ్ఛబ్దవాచ్యమయి భోగ్యవర్గమునకంతకు కారణము అయి హేయముగానో అహేయముగానో దెలియబడును గాక! భోక్తృవర్గముమాత్రము ప్రధానవికారముగాదు గనుక దెలియబడనేరదు. [భోగ్యవర్గమంతయు, జడాత్మకము. ప్రధానము సర్వకారణమని అంగీకరించిననాడు గూడ అచేతనమైన ప్రధానముయొక్క వికారస్వరూపమగు భోగ్యజాతమంతయు దెలియబడవచ్చును. కాని [భోక్త చేతనస్వరూపుడగుటచే ప్రధానవికారము గానేరదు.

వా విజ్ఞాతే భోక్తృవర్గో విజ్ఞాతో భవతి. అప్రధానవికారత్వాద్భోక్తృవర్గస్య. తస్మాన్న ప్రధానం సచ్ఛబ్దవాచ్యం।

కుతశ్చ న ప్రధానం సచ్ఛబ్దవాచ్యమ్? —।

స్వాప్యయాత్ (9)

తదేవ సచ్ఛబ్దవాచ్యం కారణం ప్రకృత్య శ్రూయతే— 'యత్రైతత్పురుషస్స్వపితి నామ సతా సోమ్య తదా సంపన్నో భవతి స్వమపీతో భవతి తస్మాదేనం స్వపితీత్యాచక్షతే. స్వం

[అనగా ప్రధానమతనికి కారణముగాదుగనుక ప్రధానజ్ఞానముచే భోక్తృవర్గము తెలియబడనేరదు. కనుక ప్రధానమునెట్లు గ్రహించినను] షష్ఠప్రపాఠకారంభమున సూచింపబడిన యేకవిజ్ఞాన ప్రతిజ్ఞకు భంగమే కలుగుచున్నది. అందువలన ప్రధానము సచ్ఛబ్దవాచ్యము కానేరదు. [ఇచట ఛాందోగ్యమారవప్రపాఠకమును జ్ఞాపకము చేసికొనవలయును.]

అ॥ ప్రధానము సచ్ఛబ్దవాచ్యము గాదనుటకు మరియొకకారణమును జూపదలచి ప్రధానము సచ్ఛబ్దవాచ్యమేలకాదు అను ప్రశ్నపూర్వకముగ సమాధానమును జెప్పు మరియొకసూత్రమును బ్రవేశపెట్టుచున్నారు.

సతా సోమ్య తదా సంపన్నో భవతి (ఛాం. 6-8-1) అనుశ్రుతియందు స్వాప్యయాత్=జీవుడాత్మయందు లయమును బొందుచున్నాడు అనిచెప్పబడుటవలన జీవుడు అచేతనముగు

వ్యాపీతో భవతీ' (ఛాందో. 6-8-1) త్యేషా శ్రుతిః స్వపితీత్యేతత్ పురుషస్య లోక ప్రసిద్ధం నామ నిర్వక్తి. స్వశబ్దేనేహాత్మోచ్యతే. యః ప్రకృతస్సచ్ఛబ్దవాచ్యస్తమపీతో భవతి అపిగతో భవతీత్యర్థః. అపిపూర్వస్య ఇతేర్లయార్థత్వం ప్రసిద్ధం ప్రభవాప్యయావిత్యుత్పత్తిప్రళయయోః ప్రయోగదర్శనాత్. మనఃప్రచారోపాధి విశేషసంబంధాదింద్రియార్థాన్ గృహ్ణంస్తద్విశేషాపన్నో జీవో జాగర్తి, తద్వాసనావిశిష్టః స్వప్నాన్పశ్యన్ మనశ్శబ్దవాచ్యో భవతి

ప్రధానమునందు లయమగుట అనగా నేకత్వము నొందుట యసంభవమగుట వలన.

సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణమును గూర్చి శ్రుతి యిట్లు చెప్పుచున్నది. "ఏ సుషుప్త్యవస్థయందు జీవుడు స్వపితియను సుప్రసిద్ధమగు పేరుగలవాడగుచున్నాడో అపుడతడు సత్పదార్థముతో గూడుకొనినవాడగుచున్నాడు. స్వస్వరూపమగు నాత్మయందు లయమును బొందినవాడగుచున్నాడు. అందువలన నిద్రించు నీపురుషుని స్వపితియని బుధులు చెప్పుదురు. శ్రుతికూడ పురుషునియొక్క స్వపితియను లోకప్రసిద్ధమగు నామమును నిర్వచించుచున్నది. స్వశబ్దముచే నిచట ఆత్మ చెప్పబడుచున్నది. ఆత్మయే ప్రకృతము. అతడే సచ్ఛబ్దవాచ్యుడు జీవుడతనియందు లయమును బొందుచున్నాడని శ్రుత్యర్థము. ప్రభవము, అప్యయము అనుపదములకు నుత్పత్తిప్రలయములయందు ప్రయోగముకాన్పించుటచే అపియను నుపసర్గ

సుషుప్తియందు జీవుడాత్మయందు లయమగుచున్నాడు.

ఉపాధిద్వయోపరమే సుషుప్త్యవస్థాయాముపాధికృతవిశేషాభావాత్స్వాత్మని పరిలీన ఇవేతి 'స్వం హ్యపీతో భవతీ' త్యుచ్యతే. (ఛాందో. 8-3-3) యథా హృదయశబ్దనిర్వచనం శ్రుత్యాదర్శితం- 'స వా ఏష ఆత్మా హృది, తస్యైతదేవ నిరుక్తం హృదయ' మితి, తస్మాద్ధృదయమితి; (ఛాం. 8-3-3) యథా వా అశనాయోదన్యాశబ్దప్రవృత్తిమూలం దర్శయతి శ్రుతిః 'ఆప ఏవ తదశితం నయంతే

పూర్వముగాగల ఏఙియను ధాతువునకు లయార్థకత్వము సుప్రసిద్ధము. అన్తఃకరణవృత్తులపరిణామముల నుపాధులగు శ్రోత్రాదీంద్రియములకు గల సంబంధమువలన నింద్రియ విషయములగు శబ్దాదులను జీవుడు గ్రహించుచు, శబ్దాద్యాకారభావరూపమును బొంది జాగ్రదవస్థయందుండును. జాగరితమునందలి యనుభవసంస్కారములతో గూడిన స్వప్నముల గాంచుచున్నవాడై మనశ్శబ్ద వాచ్యుడగుచున్నాడు. ఈ యుపాధులు రెండు నస్తమింప సుషుప్త్యవస్థయం దుపాధినిమిత్తములగు విశేషములు లేకపోవుటవలన ఆత్మయందు లయమయినట్లు కాన్పించుచున్నాడు. అపుడు స్వస్వరూపమును జేరినట్లు చెప్పబడుచున్నాడు. [మొదటిస్థితిలో జీవుడు జాగరితమునందున్నట్లు చెప్పబడుచున్నాడు. స్వప్నావస్థయందు చక్షురాదీంద్రియములు పనిచేయక విరమించుటచే మనస్సునకు శబ్దాదివిషయసంయోగము లేకున్నను, జాగరితమునందలి అనుభవసంస్కారములు స్వప్నరూపమున ననుభూతములగుచున్నవి. ఇక్కాలమున మనస్సు మాత్రము వ్యాపారవంతమై జీవునికి విషయగోచరసాధనమగుచున్నది.

తేజ ఏవ తత్పీతం నయతే' (ఛాం.6-8-35) ఇతి చ స్వమాత్మానం సచ్ఛబ్దవాచ్యమపీతో భవతీ'తి ఇమమర్థం స్వపితి నామ నిర్వచనేన దర్శయతి. న చ చేతన ఆత్మా అచేతనం ప్రధానం స్వరూపత్వేన ప్రతిపద్యేత. యది పునః ప్రధానమాత్మీయత్వా త్స్వశబ్దేనోచ్యేత, ఏవమపి చేతనో ౽చేతనమప్యేతీతి విరుద్ధమా

గాఢనిద్రయందు మనస్సుగూడ విరమించియుండుటచే బాహ్య ప్రపంచజ్ఞాన మిసుమంతయు లేక జీవు డేకాకియై స్వస్వరూపమున లయమునుబొందినట్లు కాన్పించుచున్నాడు. అందువలన సుషుప్తియందు లయమునుబొందినట్లు తలంపబడుచున్నాడు. అపుడాతనికి స్వపితియను ప్రసిద్ధి గలిగినది.] హృదయశబ్దము

స్వపితిశబ్దార్థము.

శ్రుతిచే నిట్లు నిర్వచింపబడినది. హృది అయం 'ఆ యీ ఆత్మ హృదయము నందున్నదికావున హృదయమనిపించుకొనును. అశనాయ ఉదన్యా యను శబ్దములయొక్క ప్రవృత్తికి కారణము శ్రుతిచే నిట్లు చెప్పబడుచున్నది. 'అశనం నయంతి' భుజింపబడిన యన్నము నుదకములు రసాదిరూపము నొందించుచున్నవి గనుక నుదకములకు అశనాయా యనియు, 'పీతం నయంతి' పానము చేయబడిన యుదకములను లోహితాది రూపము నొందించుటచేత తేజస్సుకు ఉదన్యయను నామము ను వ్యవహారమునందు గల్గుచున్నది. ఈవిధముగ నే సచ్ఛబ్ద వాచ్యమగు స్వస్వరూపమునందు జీవుడు లయమగుచున్నాడని స్వపితినామముయొక్క వ్యుత్పత్త్యర్థనిర్వచనముచే శ్రుతిచూపించుచున్నది. [స్వపితిశబ్దవ్యుత్పత్త్యర్థనిర్వచనముచే జీవుని

పద్యేత. శ్రుత్యంతరం చ 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కించన వేద నాంతర' (బృ. 4-3-21) మితి సుషుప్తావస్థాయాం చేతనే అప్యయం దర్శయతి. అతో యస్మిన్నప్యయస్సర్వేషాం చేతనానాం తచ్చేతనం సచ్ఛబ్దవాచ్యం జగతః కారణం స్యాన్నాచేతనం ప్రధానం ।

కుతశ్చ న ప్రధానం జగతః కారణం?—

యొక్క స్వస్వరూప మాత్మ యని తేలుచున్నది. ప్రధానమే ఆత్మ అయినచో] చేతనమగు ప్రధానమును స్వస్వరూపముచే పొందలేదు. ఒకవేళ స్వంఅను శబ్దమునకు స్వస్వరూపమని అర్థము చెప్పక స్వసంబంధమయిన అనగా ప్రధానసంబంధమయినదని అర్థకల్పన చేసినప్పుడుగూడ, ప్రధానమే ఆత్మసంబంధమగుటవలన చేతన మచేతమును బొందునను వైరుధ్యముతప్పదు. [జీవుడు స్వస్వరూపమును బొందుటచే స్వపితియనుపేరును బొందుచున్నదని యొక యర్థము. ఇందువలన జీవుని స్వస్వరూప మాత్మ యని చెప్పినట్లగుచున్నది. లేక జీవుడు తనసంబంధమగు నాత్మను ప్రవేశించుచున్నాడని చెప్పుదమన్నను, పూర్వపక్షవాదముప్రకారము సచ్ఛబ్దవాచ్యము ప్రధానమగుటచే ఉభయపక్షములయందును చేతనమగు జీవు డచేతనమందు లయమగుచున్నాడను నర్థము సంప్రాప్తమగుచున్నది. చేతన మచేతనమునందు లయమగుట యసంభవము.] జ్ఞానస్వరూప

జీవుడు అచేతనమగు ప్రధానమునలయము కానేరదు.

గతిసామాన్యాత్ (10)

యది తార్కికసమయ ఇవ వేదాంతేష్వపి భిన్నా కారణావగతిరభవిష్యత్, క్వచిచ్చేతనం బ్రహ్మ జగతః కారణం, క్వచిదచేతనం ప్రధానం, క్వచిదన్యదేవేతి, తతః కదాచిత్ప్రధానకారణ

మగు స్వరూపముచే కూడుకొనినవాడై బాహ్యవస్తువు నెద్దాని నెరుంగడు, ఆస్తరము కూడ నెరుగడు అనుశ్రుతిగూడ నీవిషయమును బలపరుచును. సుషుప్త్యవస్థయందు చేతనమున లయమునే చూపుచున్నవి. అందువలన దేనియందు సమస్త చేతనములు లయమును బొందుచున్నవో అది చేతనము సచ్ఛబ్దవాచ్యము, ఆదియే జగత్కారణము. ప్రధానము జగత్కారణము కాదు.

అ॥ ఇంతవరకు ఛాందోగ్యషష్ఠప్రపాఠకమున వినబడు సచ్ఛబ్దముచే జగత్కారణము చేతనమగు బ్రహ్మమగునుగాని అచేతనమగు ప్రధానము గానేరదని నిర్ధారణ చేయబడినది. (9)

అ॥ మరియేకారణముచేత ప్రధానము జగత్కారణము గానేరదు?

వివ॥ బ్రహ్మమునందే వేదాంతము లన్నిటికి గతిసామాన్యాత్ = తాత్పర్యము సమానముగ నుండుటచేత ప్రధానము జగత్కారణము కానేరదు.

యుక్తివాదుల సంకేతములయందువలె వేదాంతములయందు గూడ జగత్కారణము చేతనమగు బ్రహ్మమని

వాదానురోధేనాపీక్షత్యాదిశ్రవణమకల్పయిష్యత్. న త్వేతదస్తి. సమానైవ హి సర్వేషు వేదాంతేషు చేతనకారణావగతిః. యథాగ్నేర్జ్వలతస్సర్వా దిశో విస్ఫులింగా విప్రతిష్ఠేరన్ ఏవమేవైతస్మాదాత్మనస్సర్వే ప్రాణా యథాయతనం విప్రతిష్ఠన్తే. 'ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకా' (కౌషీ. 3-3) ఇతి, 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూత' (తై. 2-1)ఇతి, 'ఆత్మన ఏవేదం సర్వ'

యొక చోట, అచేతనమగు ప్రధానమని మరియొక చోట, మరియొకటి యని యింకొక చోట భిన్నములగు కారణములు దెలుపబడినచో, ఆకారణమునుబట్టి ప్రధానము జగత్కారణమను వాదము ననుసరించి యీక్షితృత్వాదులను గూడ సమన్వయము చేయ సాధ్యము కావచ్చును. [పరమాణువులచే జగత్తు పుట్టుచున్నదని ఆరంభవాదులు, పరిణామముచే పుట్టుచున్న దని పరిణామవాదులు, త్రిగుణముల సామ్యావస్థభంగముచే నని ప్రధానవాదులు ఇట్లు పరస్పర విరుద్ధములగు వాదములను వివిధ దర్శనకర్తలు చేయుచున్నారు.] కాని వేదాంతములయందు భిన్నకారణత్వము దెలియుట లేదు. వేదాంతములన్నిటియందు జగత్కారణత్వ మొకటిగానే తెలియబడుచున్నది.

బ్రహ్మ మొక్కటియె జగత్కారణమని శ్రుతులన్నియు పలుకుచున్నవి.

'జ్వలించుచున్న అగ్నినుండి విస్ఫులింగములు దిశలంతటను బయలుదేరుచున్నట్లే యాత్మనుండి సర్వప్రాణములు వాని వానిస్థలముల ననుసరించి పుట్టుచున్నవి. ప్రాణముల నుండి దేవతలు దేవతలనుండి లోకములు (కౌషీ. 3-3)' 'ఆ యీ

(ఛాం. 7-26-1) మితి, (ఛాం. 7-16-1) 'ఆత్మన ఏష ప్రాణో జాయత' (ప్ర.3-3) ఇతి చాత్మనః కారణత్వం దర్శయంతి సర్వే వేదాంతాః. ఆత్మశబ్దశ్చేతనవచన ఇత్యవోచామ. మహచ్చ ప్రామాణ్యకారణమేతద్యద్వేదాంతవాక్యానాం చేతనకారణత్వే సమానగతిత్వం చక్షురాదీనామివ రూపాదిషు.అతో గతిసామాన్యాత్సర్వజ్ఞం బ్రహ్మ జగతః కారణం।

కుతశ్చ సర్వజ్ఞం బ్రహ్మజగతః కారణం?— ।

ఆత్మనుంచి ఆకాశ ముత్పన్నమగుచున్నది' (తై 2-1) 'ఇదియంతయు ఆత్మవలననే' (ఛాం.7-26-1) 'ఆత్మనుంచి యీ ప్రాణము పుట్టుచున్నది' (ప్ర 3-3) ఇట్లు వేదాంతములన్నియు ఆత్మయే జగత్కారణమని ప్రదర్శించుచున్నవి. ఆత్మశబ్దము చేతనమును చెప్పునని యిదివరకే చెప్పియుంటిమి. చక్షుస్సుమొదలగు నింద్రియములు వానివిషయములగు రూపాదులనుగూర్చి యొకేవిధముగ తెలియజేసినట్లు సమస్త వేదాంతములు బ్రహ్మమే జగత్కారణమని యేకగ్రీవముగ తెలియచేయుట, వాని ప్రామాణ్యమునకుగొప్పకారణమగుచున్నది. సమస్త వేదాంతములయొక్క ఆర్థావగతిసామాన్యముచే సర్వజ్ఞమగు బ్రహ్మమే జగత్కారణ మగుచున్నది. 10

అ॥ మఱియింక నేకారణమువలన బ్రహ్మము జగత్కారణమగుచున్నది.

శ్రుతత్వాచ్చ (11)

స్వశబ్దేనైవ చ సర్వజ్ఞ ఈశ్వరో జగతః కారణమితి శ్రూయతే శ్వేతాశ్వతరాణాం మంత్రోపనిషది, సర్వజ్ఞమీశ్వరం

ప్రత్యక్షముగ శ్రుతత్వాత్ చ = శ్రుతులయందు వినబడుటచేతనుగూడ బ్రహ్మము జగత్కారణ మగుచున్నవి.

సర్వజ్ఞమగు నీశ్వరుడే, జగత్కారణమని (శ్వేత 6-9) కారణ శబ్దముచే తెలియుచున్నది. సర్వజ్ఞమగు నీశ్వరునిగూర్చి యిట్లు 'ఆ సర్వజ్ఞుడగు నీశ్వరుడే జగత్కారణము, అతడే యింద్రియాధిపతి జీవునికి ప్రభువు అయిన ఈశ్వరునికి కారణమెద్దియును లేదు. ప్రభువు గూడలేడు అని శ్వేతాశ్వతరశ్రుతి పల్కుచున్నది. అందువలన సర్వజ్ఞమగు బ్రహ్మమె జగత్కారణమనియు అచేతనమగు ప్రధానముగాని మరి యొకటిగాని గాదనియు సిద్ధమగుచున్నది.

అధికరణసంక్షేపార్థము. త్రిగుణము అచేతనము స్వతంత్రమునగు ప్రధానము జగత్కారణమని సాంఖ్యులు దలంచుచున్నారు. సర్వజ్ఞత్వ సర్వశక్తిమత్త్వాది బ్రహ్మలక్షణములన్నియును ప్రధానమునందు సమన్వయముచేయ శక్యము. జ్ఞానము సత్వగుణ లక్షణము. నిరతిశయసత్వగుణము సర్వజ్ఞ హేతువు. కార్యకారణ సంపత్తి లేక సర్వజ్ఞత్వము సిద్ధము కాదు. సత్వగుణము ప్రధానమునం దుండుటవలన నది సర్వజ్ఞము సర్వజ్ఞానశక్తియుండుటవలననే బ్రహ్మము సర్వజ్ఞత్వము కలుగుచున్నది. ప్రధాన మనేక స్వరూపపరిణామము కలది,

ప్రకృత్య సకారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిప (శ్వే 6-9) ఇతి. తస్మాత్సర్వజ్ఞం బ్రహ్మ జగతః కారణం నాచేతనం ప్రధానమన్యద్వేతి సిద్ధమ్ ।

బ్రహ్మ మైకరూపము. కనుక ప్రధానము జగత్కారణము. బ్రహ్మము కానేరదు. ఇది సాంఖ్య పూర్వపక్షము.

ఇందుకు సిద్ధాంతి సమాధానము. వేదాంతములయందు వినవచ్చుచున్న నీక్షితృకర్మ చేతనసాధ్యము. అచేతనమగు ప్రధానమునకు సాధ్యముకాదు. త్రిగుణాత్మకమగు ప్రధానమునందలి రజస్తమోగుణముల నాశ్రయించి కించిజ్ఞత్వము గూడ సాధ్యమగుచున్నది. సాక్షిసాన్నిధ్యములేక కేవలసత్వవృత్తికి సర్వజ్ఞత్వము కలుగదు. సర్వజ్ఞత్వము నిత్యము కానిచో నసర్వజ్ఞత్వము గూడ సంభవించును. నామరూపవ్యాకరణములే బ్రహ్మముయొక్క ఈక్షితృకర్మ. అతనియొక్క సర్వజ్ఞత్వ సర్వశక్తిమత్వములు శ్రుతిప్రసిద్ధములు. ప్రధానము శ్రుతిప్రసిద్ధము కానందున అనేకాకారపరిణామిత్వ వాదము కూడ నిర్వహింపదు. జలములు, తేజస్సులకువలె ప్రధానమునకు జగత్కారణత్వము గౌణముగగూడ సిద్ధింపదు. సృష్టిక్రియ యంతయు నాత్మశబ్దముచే పరామర్శింపబడుచున్నది. అచేతనమగు ప్రధాన మాత్మ కానేరదు. బ్రహ్మమునకు ముఖ్యమగునీక్షిక్రతుత్వము చెప్పినపుడే తత్త్వమసి శ్వేతకేతో యను వాక్యము సార్థకమగును. జలములు సృష్టించుచున్నవి

యనువాక్యమునందుగూడ వాని యధిష్ఠాతయగు చేతనత్వము చెప్పబడుచున్నది. ఆత్మనిష్ఠునికి మోక్షోపదేశము చేయబడు చున్నది. ప్రధాననిష్ఠునికి మోక్షము కలుగనేరదు. ఆత్మ శబ్దము చేతనాచేతనములయందు ప్రయోగింపబడినను ప్రకర ణము ననుసరించి యర్థకల్పనము చేయవలెను. ప్రస్తుత ప్రకరణ మునుబట్టి యాత్మశబ్దము ప్రధానపరముగ గ్రహింప శక్యము కాదు. అరుంధతీన్యాయముచే ప్రధానమును మున్ముందుపదే శించి తరువాత ఆత్మనుపదేశించినారని చెప్ప శక్యముకాదు. ప్రధానమును ముందుచెప్పి తరువాత త్రోసివేయు పదము కానరాదు, ఆత్మశబ్దమును ప్రధానపరముగ గ్రహించిన చో ప్రకరణారంభమున చేసిన ఏకవిజ్ఞాన ప్రతిజ్ఞకు భంగము కలుగును. సుషుప్తియందు జీవుడు స్వస్వరూపమును బొందు చున్నట్లు శ్రుతి వినవచ్చుచున్నది. ప్రధానమే జీవస్వరూప మగు ఆత్మ అయినచో ప్రధానమునందు ప్రవేశించవలెను. చేతన మచేతనమును బొందుట విరుద్ధము. వేదాంతము లన్నియు చేతనము జగత్కారణ మనియు సర్వజ్ఞుడగు నీశ్వరుడు జగత్కారణమనియు పల్కుచున్నవికనుక ప్రధానము జగ త్కారణము కానేరదు.

---

(6) ఆనందమయాధికరణమ్ సూ. (12-21)

"జన్మాద్యస్య యత" ఇత్యారభ్య "ఋగితత్వాచ్చే" త్యేతదంతై స్సూత్రైర్యాన్యుదాహృతాని వేదాంతవాక్యాని, తేషాం

ఆ నం ద మ యా ధి క ర ణ ము

సవిశేషములు నిర్విశేషములు నగు వేదాంత వాక్యము లన్నియు ఉపాసనాముఖమునగాని సాక్షాత్తుగగాని నిర్విశేష బ్రహ్మమును బోధించుచున్నను నిర్విశేషబ్రహ్మబోధకములగు వాక్యముల యర్థవిచారణ ముత్తరాధికరణమున చేయబడు చున్నది.

విషయము– "బ్రహ్మవిదాప్నోతిపరం" అను వాక్యము మొదలు "ఉభేహ్యేవైష ఏతే ఆత్మానగ్ం స్పృణుతే ఏవం వేద" అనువాక్యమంతముగాగల తైత్తిరీయ బ్రహ్మవల్లి.

సంశయము – ఆనందమయశబ్దముచే వల్ల్యారంభమున నుదాహరింపబడిన బ్రహ్మము చెప్పబడుచున్నదా లేక వేఱొకటి చెప్పబడుచున్నదా?

పూర్వపక్షము– బ్రహ్మేతరము అముఖ్యమునగు ఆత్మ చెప్పబడుచున్నది.

సిద్ధాంతి – ఆనందమయుడు పరమాత్మగాని అన్యముగాదు.

అవలోకనీయములగు ప్రమాణవాక్యములు :-

బృహ. 4-5-25, ఛాందో 7-24-1, తై-ఆ 3-12-7 శ్వేత 6-19 బృ 2-3-6, బృ 3-8-8 ఛాం 3-14-1 గే 8-6. ఐ. ఆ-2-3-2-1, గీ-10-41 బ్ర.సూ 1-1-22 తై 2-5,2-1,

సర్వజ్ఞస్సర్వశక్తిరీశ్వరో జగతో జన్మస్థితిప్రళయకారణమిత్యేత స్యార్థస్య ప్రతిపాదకత్వం న్యాయపూర్వకం • ప్రతిపాదితం. గతసామాన్యోపన్యాసేనచ సర్వే వేదాంతాశ్చేతనకారణవాదిన ఇతి వ్యాఖ్యాతం. అతః పరస్య గ్రంథస్య కిముత్థానమితి, ఉచ్యతే- ద్విరూపం హి బ్రహ్మావగమ్యతే నామరూపవికారభేదోపాధివిశిష్టం తద్విపరీతం చ సర్వోపాధివర్జితం. "యత్ర హి ద్వైతమివభవతి తదితర ఇతరం పశ్యతి. యత్ర త్వస్యసర్వమాత్మైవాభూత్తత్కేన

2-7, 2-8-9, 3-6 బృ 3-9-27, 28-పాణిని 5-4-21, తై 2-1 2-5, 2-6 బృ-3-7-23, బ్ర. సూ 1-1-5. తై 2-1,2,3,49 బృ 4-3-32, ఛాం 7-24-1, శ్వేత 6-11.

ఉత్తరగ్రంథ ప్రయోజన మేమి?

అ॥ 'జన్మాద్యస్య యతః' అను ద్వితీయసూత్రము మొదలు 'శ్రుతత్వాచ్చ' అను పదునొకండవ సూత్రమువరకు గల సూత్రములచే నుదాహరింపబడిన వేదాంత వాక్యములన్నియు సర్వజ్ఞము సర్వశక్తిమంతము నగునీశ్వరుడు జగత్తు యొక్క జన్మస్థితిలయ ములకు కారణమగుచున్నదను విషయమును ప్రతిపాదించుచున్నవని సహేతుకముగ సిద్ధముచేయబడినది. గతిసామాన్యసూత్రముచే వేదాన్తములన్నియు చేతనకారణ త్వమునే చెప్పుచున్నవనియు వ్యాఖ్యానము చేయబడినది. కనుక నుత్తరగ్రంథ మెందుల కుపక్రమింపబడుచున్నది. యనుప్రశ్నకు సమాధాన మేమన!

కం పశ్యేత్. (బృహ 4-5-15) యత్రనాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా; అథ యత్రాన్యత్పశ్యత్యన్యచ్ఛృణోత్యన్యద్విజానాతి తదల్పం; యోవై భూమా. తదమృతం; అథ యదల్పం తన్మర్త్యం. (ఛాదో 7-24-1) సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వాభివదన్ యదాస్తే. (తై.ఆ.3-12-7)

బ్రహ్మము నామరూపవికారములచే విభిన్నములగు నుపాధులకూడుకొని సోపాధికమనియు దీనికి భిన్నముగా సర్వోపాధులు వదలి నిరుపాధికమనియు రెండు తెరంగుల దెలియబడు చున్నది. (1)ఏఅవిద్యాస్థితియందు ద్వైతమున్నటుల కాన్పించు చున్నదో ఆస్థితియందు భేదభావమునుబొంది యొకడు మఱియొకనిని చూచు చున్నాడు. [ఇదిసోపాధికస్థితి.] "ఏస్థితియందు నవిద్వాంసునికి సమస్తప్రపంచ మాత్మస్వరూపమే యగు చున్నదో ఆస్థితియందు ఏసాధనముచేత ఏవిషయమును చూచును? [సర్వభేదశూన్యమగునది నిరుపాధిక స్థితి. చూచువాడు, చూడబడునది, చూచుటకుసాధనము మొదలగు నామరూపవికారభేదములు గల నజ్ఞానావస్థ ఉపాధి సహితము. తానే బ్రహ్మమని దెలిసికొనిన జ్ఞానికి ఉపాధులన్నియు నశించిన స్థితి నిరుపాధికస్థితి] ఏ స్థితియందు రెండవ దానిని చూడడో రెండవ దానిని వినడో రెండవ వస్తువును దెలిసికొనడో ఆ ఆత్మయే భూమమని చెప్పబడు బ్రహ్మము. ఏస్థితియందు రెండవదానిని చూచుచున్నాడో రెండవదానిని వినుచున్నాడో, రెండవదానిని దెలిసికొనుచున్నాడో, అయ్యది

బ్రహ్మము సోపాధికమునిరుపాధికమని రెండువిధములు.

నిష్కళం నిష్క్రియం శాంతం నిరవద్యం నిరంజనం, అమృతస్య పరం సేతుం దగ్ధేంధనమివానలం, (శ్వే 6-19) 'నేతినేతి' బృ2-3-6 "అస్థూలమనణ్వహ్రస్వమదీర్ఘ" (బృ 3-8-8) మితి 'న్యాన

అల్పము, భూమమగుబ్రహ్మము అమృతము. ఏది యల్పమో అయ్యది మర్త్యము (ఛాం.7-24-1) [మొదటిస్థితి నిరుపాధికము నిత్యమునగు భూమమని చెప్పబడు బ్రహ్మము. రెండవది సోపాధికము, అనిత్యము అబ్రహ్మము. భూమబ్రహ్మ శబ్దములు రెండును నిరవధికమగు మహత్త్వమును చెప్పుపర్యాయ పదములగుచున్నవి.] "పరమాత్మ సమస్తరూపములను వేరుచేసి వానికి నామములను కల్పించి వ్యవహరించుచున్నాడు. (తైత్తి ఆ 3-12-7) [నామరూపములు కల్పితములగుటచే అనిత్యములు.] బ్రహ్మముఅవయవరహితము క్రియారహితము, శాంతము, ఆక్షేపింపవీలులేనిది ధర్మాధర్మసంబంధరహితము మోక్షమునకుత్కృష్టమగు వంతెనవంటిది. కట్టెలు పూర్తిగ కాలినపుడు చల్లారిపోవు అగ్నివంటివాడు అని బ్రహ్మము నిర్వచింపబడినది. [ఆశ్రయమగుకట్టె యున్నంతవరకు అగ్ని మండుచుండును. కట్టె పూర్తిగాకాలినపుడు అగ్ని నిరుపాధికమై జ్వలింపకుండును. అటులనే ఉపాధిసంబంధముచే ఆత్మ దర్శనాదిక్రియలను చేయుచున్నట్లు కాన్పించును. ఉపాధిసంబంధము వీడిపోయినపుడు సహజమగు నిష్క్రియాస్థితియం దుండును] 'ఇదికాదు, ఇదికాదు' [అని బుద్ధికి గోచరమగు సర్వప్రపంచమును నిషేధించుటమూలకముగనే బ్రహ్మ ముపదేశింప బడుచున్నది] బ్రహ్మము స్థూలభావము లేనిది, అణుభావములేనిది స్థూల

మన్యత్ స్థానం, సంపూర్ణమన్యది' తి చ ఏవం సహస్రశో విద్యావిద్యావిషయభేదేన బ్రహ్మణో ద్విరూపతాం దర్శయంతి వేదాంతవాక్యాని ।

తత్రావిద్యావస్థాయాం బ్రహ్మణ ఉపాస్యోపాసకాదిలక్షణ స్సర్వో వ్యవహారః తత్ర కానిచిద్బ్రహ్మణ ఉపాసనాన్యభ్యుద

సూక్ష్మవిశిష్టమగు స్థానము అల్పము; అది లేనిస్థానము పూర్ణము. [అనగా స్థూలసూక్ష్మాది పరిమాణములచే పరిమితముగానిది కనుక అనంతము కనుకనే సంపూర్ణము. పరిమితిని కలిగించు మాఱియొకవస్తువున్నచో సంపూర్ణము గానేరదు. ఉపాధులన్నియు పరిమితిహేతువులు. నిరుపాధికమగు మహాకాశమునకు ఘటకరకాద్యుపాధులచే పరిచ్ఛిన్నత్వము అసంపూర్ణత్వము గల్గుచున్నది.] ఇట్లు వేలకొలది శ్రుతివాక్యములు విద్య అవిద్యలచే కల్పింపబడిన విషయభేదము వలన బ్రహ్మమునకు సోపాధికము నిరుపాధికము నను రెండు రూపములను ప్రదర్శించుచున్నవి.

అ॥ బ్రహ్మముయొక్క సోపాధిక నిరుపాధికరూపముల ప్రయోజనము చూపబడుచున్నది.

అవిద్యావస్థయందు బ్రహ్మముపాస్యము

వివ॥ బ్రహ్మముయొక్క యీరెండురూపములలో నవిద్యావస్థయందు, బ్రహ్మముపాస్యము, ఉపాసకుఁడొకఁడు, ఉపాసనావిధానము మరియొకటి యను లక్షణములతో వ్యవహారమంతయు నడచుచున్నది. ఉపాసనలయందు శుభోదయ

యార్థాని. కానిచిత్క్రమముక్త్యర్థాని. కానిచిత్కర్మసమృద్ధ్యర్థాని. తేషాం గుణవిశేషోపాధిభేదేన భేదః. ఏక ఏవతు పర ఆత్మేశ్వరస్తైస్తైర్గుణవిశేషైర్విశిష్ట ఉపాస్యో యద్యపి భవతి, తథాపి యథాగుణోపాసనమేవ ఫలాని భిద్యంతే 'తం యథా యథోపాసతే తదేవ భవతీ' తి శ్రుతేః. యథా క్రతురస్మింల్లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతీతి చ. (ఛాం 3-14-1) స్మృతేశ్చ-యం యం వాపి స్మరన్భావం త్యజత్యంతే కళేబరం. తం తమేవైతి కౌంతేయ సదా తద్భావభావిత'' (గీ 8-6) ఇతి. యద్యప్యేక

ములను బోధించునవి కొన్ని; దహరోపాసనాదులవంటి క్రమముక్తిఫలకములగునవి మరికొన్ని; యాగఫలమునం దతిశయమును గలిగించు ఉద్గీథాదులు యింకను కొన్ని. [ఉపాసనలన్నియు నుపాధివిశిష్టమగు బ్రహ్మమునుగూర్చినవి యగుచుండ] ఉపాసనలయం దభ్యస్తము చేయబడు గుణభేదమును బట్టి ఫలభేదముగలుగుచున్నది. అయినను ఆరోపింపబడు ఆ యా గుణవిశేషములచే విశిష్టముగానుపాసింపబడుచున్నావాడీశ్వరుడగు పరబ్రహ్మమొక్కటియె. ఫలములుమాత్రము ఆరోపితగుణముల కనురూపముగ భిన్నములగుచున్నవి. "అతని నేయేప్రకారముపాసించెదరో ఆప్రకారమగుదురని" (ఛాం3-14-1) శ్రుతి చెప్పుచున్నది. "ఈలోకమునం దుపాసకుడెట్టి సంకల్పము గలవాడగుచున్నాడో యీలోకమునుండి పోయి యాసంకల్పమున కనుగుణముగ నగుచున్నాడు." (గీ8-6) 'అంత్యకాలమున ఏ యే భావము' స్మరించుచు శరీరమును

ఉపాసనాభేదమును బటిఫలభేదము.

ఏవాత్మా సర్వభూతేషు స్థావరజంగమేషు గూఢ స్తథాపి చిత్తోపాధి విశేషతారతమ్యాదాత్మనఃకూటస్థనిత్యస్యైకరూపస్యాప్యుత్తరోత్తర మావిష్కృతస్యతారతమ్యమైశ్వర్యశక్తివిశేషః శ్రూయతే - తస్య య, ఆత్మానమావిస్తరాంవేద '' (ఐ - ఆ - 2 - 3 - 2 - 1)

త్యజించుచున్నాడో ఆయా భావములతో సంభావితమైన యన్తఃకరణముగలవాడై ఆయాభావములనేబొందుచున్నాడు" (గీ18-6) అని గీత చెప్పుచున్నది. స్థావరజంగమములగు సర్వభూతములయందొకే యాత్మ నిగూఢముగా నున్నను, కూటస్థుడు, నిత్యుడు, ఏకరూపుడునగు పరమాత్మ చిత్తమను ఉపాధి విశేషము యొక్క తారతమ్యముచేత పిదప వివిధముగ వెల్లడియగుచు నైశ్వర్యశక్తివిశేషములయందు తారతమ్యముగలరూపముల కాన్పించుచున్నాడు అని శ్రుతియందు వినవచ్చుచున్నది. ఆత్మయొక్క జ్ఞానానందైశ్వర్యము లేకరూపములు, నిరతిశయము లయినను మనుష్యాది హిరణ్యగర్భాంతముగల ఉపాసకుల చిత్తశుద్ధి తారతమ్యము, ఉపాసనాతారతమ్యమునుబట్టి వారలకు సిద్ధించు ఐశ్వర్యజ్ఞానానందములయందు తారతమ్యము కాన్పించుచున్నది. [ఉత్తమమగు సూర్యకాంతి దిఙ్మండలమునంతయు నేకరూపమున పూరించుచున్నను వర్షాకాలమున హీనప్రకాశముగను, శరత్కాలమునందు ప్రకృష్టప్రకాశముగనుండుట సుప్రసిద్ధము] ఆత్మయొక్క స్వరూపము నెవడు బుష్కలముగ దెలిసికొనుచున్నాడో

ఇత్యత్ర। స్మృతావపి - యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంఽశసంభవమ్॥ (గీ 10-41) ఇతి। యత్ర యత్ర విభూత్యాద్యతిశయః పురుషః స స ఈశ్వర ఇత్యుపాస్యతయా చోద్యతే ఏవమిహాప్యాదిత్యమండలే హిరణ్మయః సర్వపాప్మోదయలింగాత్పర ఏవేతి వక్ష్యతి। ఏవం ''ఆకాశస్తల్లింగాత్'' (బ్ర. సూ.1–1–22) ఇత్యాదిషు ద్రష్టవ్యమ్. ఏవం సద్యోముక్తికారణమప్యాత్మజ్ఞానముపాధివిశేషద్వారేణోపదిశ్యమానమప్యవివక్షితోపాధిసంబంధవిశేషం పరాపర

యని శ్రుతియందు వినబడుచున్నది. లోకమునం దే యే పదార్థము లైశ్వర్యముతోడను కాంతితోడను, ఉత్సాహముతోడను గూడియున్నవో ఆ యాపదార్థము లన్నియు నా తేజస్సుయొక్క అంశలనుంచి బుట్టినట్లుగా దెలిసికొనుము 'అని (గీత.10–41) చెప్పుచున్నది. ఏ ఏ యుపాధులయందు ఐశ్వర్యాదు లతిశయముగ కాన్పించుచున్నవో అచట నెల్ల యీశ్వరుడు గలడనియు నిందువలన తెలియుచున్నది. అదేవిధముగ నాదిత్యమండలాంతర్వర్తియగు హిరణ్మయపురుషుడు సర్వపాపరాహిత్యమను చిహ్నముచే పరబ్రహ్మమని ముందు చెప్పబోవుచున్నారు. 'ఆకాశస్తల్లింగాత్' అనురాబోవు సూత్రమును (సూ. 1–1–22) గురించిగూడ నిటులనే గ్రహించవలెను. ఇట్లు, సద్యోముక్తికారణము, ఉపాధిసంబంధమును ముఖ్యముగ చెప్పక ఉపాధివిశేషముఖమున ఉపదేశింపబడుచున్న ఆత్మజ్ఞానము పరబ్రహ్మనుగూర్చి చెప్పుచున్నదా అపరబ్రహ్మమును గూర్చి చెప్పుచున్నదా యను

విషయత్వేనసందిహ్యమానం వాక్యగతిపర్యాలోచనయా నిర్ణేతవ్యం భవతి యథేహైవతావత్ ఆనందమయోఽభ్యాసాదితి।

ఏవమేకమపి బ్రహ్మాపేక్షితోపాధిసంబంధం నిరస్తోపాధిసంబంధం చోపాస్యత్వేన జ్ఞేయత్వేన చ వేదాంతేషూపదిశ్యత ఇతి ప్రదర్శయితుం పరో గ్రంథ ఆరభ్యతే। యచ్చ 'గతిసామా

సందేహము గలుగుచుండుటచే నీవిషయము ఆనందమయోఽభ్యాసాత్" అనుసూత్రమునందువలెనే వాక్యతాత్పర్యపర్యాలోచనముచే నిశ్చయింపతగియున్నది.

అ॥ ఉత్తరగ్రంథతాత్పర్యమును నిరూపించుచున్నారు.

ఇట్లు బ్రహ్మమొకటి యయినను ఉపాధిసంబంధమునపేక్షించి యుపాస్యముగను ఉపాధిసంబంధమును నిరసించి జ్ఞేయముగను వేదాంతములయం దుపదేశింపబడుచున్నదని ప్రదర్శించుటకు రాబోవు గ్రంథమారంభింప బడుచున్నది. 'గతిసామాన్యాత్' అను సూత్రమున జగత్కారణ మచేతనము కానేరదని నిరాకారింపబడిన విషయముగూడ బ్రహ్మప్రతిపాదకములగు నితరవాక్యముల నుదాహరించియు బ్రహ్మభిన్నములగు జత్కారణములచేత నిషేధించియు విస్తరింపబడుచున్నది. జగత్కారణము బ్రహ్మము కావలెనుగాని యచేతనమగు ప్రధానాదులు కావనియు, నీయర్థమునే సర్వవేదాంతములు పల్కుచున్నవనియు నింత

వేదాంతములయందు సోపాధిక నిరుపాధిక బ్రహ్మములు రెండు నుపదేశింప బడుచున్నవి.

న్యాత్' ఇత్యచేతనకారణాంతరనిరాకరణముక్తం. తదపి వాక్యాన్తరాణి బ్రహ్మవిషయాణి వ్యాచక్షాణేన బ్రహ్మవిపరీతకారణనిషేధేన ప్రపంచ్యతే।

వరకు సిద్ధముచేయబడినది. వేదాంతవాక్యములచే చెప్పబడుచున్న బ్రహ్మము పరబ్రహ్మమా లేక అపరబ్రహ్మమా యని కలుగుచున్న సందేహమును నివారించుట కుత్తరగ్రంథ మారంభింపబడుచున్నదని పూర్వోత్తరగ్రంథ సందర్భము చూపబడినది. ఇట్టి సందేహనివారణకొఱకై ఆనందమయాధికరణ మారంభింపబడుచున్నది. [ఇందు ఎనిమిదిసూత్రములు గలవు. వీనికింతకుపూర్వము వృత్తికారులు చేసిన వ్యాఖ్యానమును పూర్వపక్షముగా గ్రహించి దానిని ఖండించుటకై మున్ముందు తన్మతమును ప్రదర్శించుచున్నారు. ఈసూత్రము మొదలు 19 వ సూత్రమున 'ఇదం త్వివా వక్తవ్యం' అను వాక్యము వరకుగల గ్రంథ మంతయు వృత్తికార మతాను సారముగ రచింపబడినది. అంతవరకు వృత్తికారుడే సిద్ధాంతిగను ఆతని మతము నంగీకరింపని సాంఖ్యాదులు పూర్వపక్షులుగను నీ యనువాదమున సూచింపబడుచున్నారు. 'ఇదం త్విహావక్తవ్యం' అను వాక్యముతరువాత గ్రంథ మంతయు వృత్తికారమతమునకు సిద్ధాంతి చేయు ఖండనము. అచట సిద్ధాంతియన అద్వైతసిద్ధాంతి యని గ్రహించవలెను.]

ఆనందమయోఽభ్యాసాత్ (12)

తైత్తిరీయకే ఽన్నమయం ప్రాణమయం, మనోమయం, విజ్ఞానమయం చానుక్రమ్యామ్నాయతే—'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాదన్యోఽన్తర ఆత్మానందమయ' (తై 2-5)ఇతి. తత్ర సంశయః. కిమిహానందమయశబ్దేన పరమేవ బ్రహ్మోచ్యతే యత్ప్రకృతం 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మే' తి, (తై. 2-1) కింవాన్నమయాదివద్బ్రహ్మణోఽర్థాంతరమితి ।

"అన్యో ఽన్తర ఆత్మా ఆనందమయః" (తై. 2-5) అను. శ్రుతియందు వినవచ్చుచున్న ఆనందమయః = అనందమయుడు పరమాత్మగాని జీవుడుగాడు; ఏలనన్న! అభ్యాసాత్ = ఆనందశబ్ద మనేక శ్రుతులయందు బ్రహ్మముగ జెప్పుటవలన.

[అన్నమయము మొదలు ఆనందమయమువరకుగల నయిదుకోశముల నొకదానితరువాత నొకదాని వివరించి బ్రహ్మమునుపొందు విధానము తైత్తిరీయ ఆనంద భృగు వల్లులయం దుపదేశింపబడినది. వానిలో పూర్వపూర్వకోశమున కుత్తరోత్తరకోశ మాత్మయని గౌణముగ బోధింపబడినది. ఇట్లు బోధించుటవలన జ్ఞాతయొక్క బ్రహ్మబుద్ధి పూర్వపూర్వకోశమును విడనాడి ఉత్తరోత్తరకోశమున లగ్నము కాగలదు. ఈ యనుక్రమణిక ననుసరించి భాష్య మారంభమగుచున్నది.]

విషయ విశయ పూర్వపక్షములు.

తైత్తిరీయమునందు అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయముల నుదాహరించి “ఆ·య్యా

పూర్వపక్షీ : కిం తావత్ప్రాప్తం? బ్రహ్మణో ఒర్థాన్తర మముఖ్య ఆత్మానందమయః స్యాత్. కస్మాత్? అన్నమయాద్యముఖ్యాత్మప్రవాహపతితత్వాత్।

మాధ్యమికః : అథాపి స్యాత్సర్వాన్తరత్వాదానందమయో ముఖ్య ఏవాత్మేతి।

పూ. పక్షీ : న స్యాత్ప్రియాద్యవయవయోగాచ్ఛారీరత్వ శ్రవణాచ్చ. ముఖ్యశ్చేదాత్మానందమయః స్యాన్న ప్రియాది

విజ్ఞానమయుని కంటె నన్యుడు, సూక్ష్మము నగువా డానంద మయుడని" చెప్పబడినది. ఇచట సంశయమేమన, సత్యం జ్ఞాన మనంతమని వివరింపబడిన బ్రహ్మ మిచట ఆనందమయశబ్ద ముచే చెప్పబడుచున్నదా? లేక అన్నమయాదులకువలెనే బ్రహ్మముకంటె భిన్నమగు నేదియో చెప్పబడుచున్నదా?.

పూ. పక్షి : ఇపు డేమి సంప్రాప్తమగుచున్నది యన బ్రహ్మశబ్దమున కర్థాన్తరము గౌణమునగు అముఖ్యాత్మ ఆనందమయుడగును [1] ఏలయన! ఆనందమయుడు పూర్వ పూర్వమున కుత్తరోత్తర మాత్మయని చెబ్బబడిన అన్నమ యాది గౌణాత్మల పరంపరయందు మగ్నమగుచున్నాడు.

మాధ్యమికుడు : నిజమే! అయినను సర్వాంతరుడగుటచే నానందమయుడు ముఖ్యాత్మ యని చెప్పగూడదా?

పూ. పక్షి : ఆనందమయుడు ముఖ్యాత్మ కానేరడు. [2] అతనికి ప్రియము మొదలగు అవయవముల సంయోగము శరీరము గలిగియుండుటయు విననచ్చుచున్నది. ఆనందమయుడు

సంస్పర్శః స్యాత్. ఇహతు, "తస్య ప్రియమేవ శిరః" ఇత్యాది శ్రూయతే. శారీరత్వం చ శ్రూయతే "తస్యైష ఏవ శారీర ఆత్మా; యః పూర్వస్య" ఇతి. తస్య పూర్వస్య విజ్ఞానమయస్యైష ఏవ శారీర ఆత్మా య ఏష ఆనందమయ ఇత్యర్థః. న చ సశరీరస్య సతః ప్రియాప్రియసంస్పర్శో వారయితుం శక్యః. తస్మాత్సంసార్యేవానందమయ ఆత్మేత్యేవం ప్రాప్త ఇదముచ్యతే।

సిద్ధాంతీ : [వృ.కా] 'ఆనందమయోఽభ్యాసా'దితి. పర ఏవానందమయో భవితుమర్హతి. కుతః? అభ్యాసాత్. పరస్మిన్నేవ

ముఖ్యాత్మ అయినచో ప్రియాదిసంస్పర్శ ఆతనికి సంభవము గాదు. ఈ ప్రకరణమునం దన్ననో ఆ ఆనందమయుని ప్రియము శిరస్సు మొదలగునవి వినబడుచున్నవి. పూర్వమగు విజ్ఞానమయుడను శరీరమునం దానందమయుడుండి ఆత్మయగుచున్నాడని అతను శరీరముచు గలిగియుండుట శ్రుతియందు వినబడుచున్నది. ఈ ఆనందమయుడనువా డెవ్వడు గలడో ఆతడే పూర్వముదాహరింపబడిన విజ్ఞానమయునికి శారీరియగు ఆత్మయని యర్థము. (3) ఇట్లు శరీరోపేతుడయినవా డగుచుండగా, ప్రియాప్రియముల యొక్క సంస్పర్శ నివారించుటకు శక్యము గాదు. అందువలన ఈ ఆత్మ ఒకానొక సంసారియగు ఆనందమయుడే యగుచున్నాడు. ఇట్లు పూర్వపక్షము సంప్రాప్తమగుచుండగా యీ సమాధానము చెప్పబడుచున్నది.

సిద్ధాంతి : [వృ.కా] అనందమయుడు పరమాత్మయే కాదగును. ఏలనన! (1) పరమాత్మయందే ఆనందశబ్దము పలుమరు

హ్యాత్మన్యానందశబ్దో బహుకృత్వోఽభ్యస్యతే. ఆనందమయం ప్రస్తుత్య 'రసో వై సః' ఇతి తస్యైవ రసత్వముక్త్వోచ్యతే—'రసగ్గ్ హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి. కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనందో న స్యాత్. ఏష హ్యేవానందయాతి (తై. 2-7) సైషానందస్య మీమాంసా భవతి" 'ఏతమానందమయమాత్మా నముపసంక్రామతి' 'ఆనందం బ్రహ్మణో విద్వాన్న బిభేతికుతశ్చ నేతి' (తై. 8-9) 'ఆనందో బ్రహ్మేతి వ్యజానా'దితి (తై. 3-6) చ. శ్రుత్యంతరే చ 'విజ్ఞానమానందం బ్రహ్మే'తి (బృహ 3-9-28) బ్రహ్మణ్యేవానందశబ్దో దృష్టః. ఏవమానందశబ్దస్య బహుకృత్వో బ్రహ్మణ్యేవాభ్యాసాదానందమయ ఆత్మా బ్రహ్మేతి గమ్యతే।

ఆనందమయు డభ్యాసముచే పరమాత్మ యగును.

శ్రుతియందు వాడబడుచున్నది. ఆనందమయు నుద్దేశించి, "ఆ ఆనందమయుడే రసస్వరూపము" ఈ రసమును పొంది నిశ్చయముగా నానందము గలవా డగుచున్నాడు. 'ఈహృదయాకాశమునం దున్న ఆత్మ ఆనందముగానిచో నెవ్వడు చలించును, ఎవ్వడుజీవించును; ఈ యాత్మయే ఆనందింపజేయుచున్నాడు 'ఆనందముయొక్క యీ విచారణ గల్గుచున్నది. 'ఈ ఆనందమనునాత్మను పొందుచున్నాడు;' 'బ్రహ్మముయొక్క ఆనందమును తెలిసికొనినవాడు దేనివలనను భయము నొందడు;'' (తై 2-8) ఆనందమే బ్రహ్మమని తెలిసికొనెను' (తై 3-6) అని తైత్తిరీయశ్రుతులువినవచ్చుచున్నవి. 'విజ్ఞానము, ఆనందము బ్రహ్మమని (బృ. 3-9-28) పల్కు బృహదారణ్యశ్రుతియందు గూడ ఆనందశబ్దము పలుమఱు బ్రహ్మమునందు వాడబడినది

యత్తూక్తమన్నమయాద్యముఖ్యాత్మప్రవాహపతితత్వాదానందమయస్యాప్యముఖ్యాత్మత్వమితి. నాసౌ దోషః. ఆనందమయస్య సర్వాంతరత్వాత్. ముఖ్యమేవ హ్యాత్మానముపదిదిక్షు శాస్త్రం లోకబుద్ధిమనుసరదన్నమయం శరీరమనాత్మానమత్యంతమూఢానామాత్మత్వేన ప్రసిద్ధమనూద్య మూషానిషిక్తద్రుతతామ్రాది

ఈ విధముగ ఆనందశబ్దము బ్రహ్మమునందు వాడబడుటవలన ఆనందమయు డాత్మయని తెలియుచున్నది.

అ॥ ఇట్లు సప్రమాణముగ సూత్రార్థమును వివరించి యానందమయుడు జీవుఁడనుటకు ప్రతిపక్షి ప్రదర్శించిన యుక్తులకు సమాధానము చెప్పుచున్నారు.

(2) అన్నమయాది గౌణాత్మపరంపరయందు చెప్పబడుటచే ఆనందమయుడుగూడ గౌణాత్మయే కావలయునని పూర్వవాది వాదించుచున్నాడు. ఇది ఒకదోషముకాదు. ఏలనన్న

ఆనందమయుడు సర్వాంతరుడు.

1 ఆనందమయుడు సర్వాంతరుడు. శాస్త్రము ముఖ్యాత్మనుపదేశింపకోరియే యవివేకుల బుద్ధిననుసరించి అత్యంతము మూఢులగువారు ఆత్మయని ప్రసిద్ధముగ భావించునట్టియు అనాత్మభూతమయినట్టియు, అన్నమయమగు శరీరమును శ్రుతి ముందుగా చెప్పి దాని ననుసరించి మూసలో కఱగిపోసిన తామ్రాది ప్రతిమవలె నన్నమయమున కాంతరమున ప్రాణమయము, ప్రాణమయమున కాంతరమున మనోమయమని యీ ప్రకారమున అనాత్మధర్మ మన్నిటికిని సమానమయినను